ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 113 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 29 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :113 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 29 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## భారత్‌కు భయపడి బంకర్లో దాసుకోమన్నారు

### పాక్ ప్రెసిడెంట్ సంచలన వ్యాఖ్యలు




పెన్ పవర్ డెస్క్:పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత భీకర దాడులకు భయపడి తనను బంకర్‌లోకి వెళ్లాలని అధికారులు సూచించారని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకు

వివరాలు 2లో..

## త్వరలో తగ్గనున్న కరెంట్ బిల్లులు.. 2026 నుండి కొత్త ధరలు!

పెన్ పవర్ డెస్క్:భారతదేశంలో సామాన్య ప్రజలకు త్వరలోనే కరెంట్ బిల్లుల భారం తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (CERC) విద్యుత్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజీలు వసూలు చేసే చార్జెస్ సమీక్షిస్తోంది. ప్రస్తుతం మన దేశంలో వేర్వేరు విద్యుత్ ఎక్స్ఛేంజీలలో కరెంట్



వివరాలు 2లో..

## నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...

### కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు

- మన్ కీ బాత్‌లో నరసాపురం లేస్ కళను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- ప్రధాని ప్రశంసలపై సోషల్ మీడియాలో ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు
- ఈ కళను కాపాడుతున్న మహిళల నైపుణ్యాన్ని అభినందించిన సీఎం
- నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ లభించిందని గుర్తుచేసిన ప్రధాని
- ఈ కళ ద్వారా లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరసాపురం లేస్ క్రాఫ్ట్ (కుట్లు అల్లికల కళ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆదివారం ప్రసారమైన తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ కళ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని ప్రశంసలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "నరసాపురం లేస్ కళను ప్రశంసించినందుకు ప్రధాని మోదీ

వివరాలు 2లో..



## ఇన్‌స్టాగ్రామ్‌కు అంతరాయం... యూజర్ల ఇక్కట్లు!

- కొన్ని గంటల పాటు నిలిచిపోయిన ఇన్‌స్టాగ్రామ్ సేవలు
- అమెరికాలో ప్రధానంగా కనిపించిన సాంకేతిక సమస్య
- లాగిన్, కంటెంట్ లోడింగ్‌లో ఇబ్బందులు పడ్డ యూజర్లు
- భారత్‌పై చాలా స్వల్ప ప్రభావం చూపిన ఔటేజ్
- ఇప్పటివరకు స్పందించని మాతృసంస్థ మెటా

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్, మెటా యాజమాన్యంలోని ఇన్‌స్టాగ్రామ్ సేవలకు ఆదివారం కొద్దిసేపు అంతరాయం కలిగింది. ప్రధానంగా అమెరికాలోని యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. లాగిన్

వివరాలు 2లో..

# అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు

- అయోధ్య రామజన్మభూమిని సందర్శించిన సీఎం చంద్రబాబు
- బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి
- ఇదొక ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతి అన్న చంద్రబాబు
- ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్న సీఎం





పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వెంట పలువురు నేతలు ఉన్నారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆలయ నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పర్యటనపై చంద్రబాబు స్పందిస్తూ, "ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు.

వివరాలు 2లో..

## ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము



వివరాలు 2లో..

- కల్వరి క్లాస్ సబ్ మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతి
- కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరంలో జలాంతర్గామిలోకి ఎంట్రీ
- గతంలో భారత రాష్ట్రపతి హెూదాలో ఈ సబ్ మెరైన్ లో ప్రయాణించిన అబ్దుల్ కలాం

## వైద్య రంగంలో 2025 ఒక మైలురాయి..

### ప్రపంచాన్ని మార్చేసిన అద్భుత ఆవిష్కరణలు!



- రోగ నిర్ధారణలో కీలకంగా మారిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- జన్యు సవరణ చికిత్సలతో అసాధ్యమైన రోగాలకు స్వస్తి
- టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్‌తో ప్రజలకు మరింత చేరువైన వైద్యం
- రోబోటిక్స్, స్మార్ట్ హాస్పిటల్లతో వైద్య సేవల్లో పెను మార్పులు
- శరీరానికి ధరించే పరికరాలతో నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ

పెన్ పవర్ డెస్క్:వైద్య ఆరోగ్య రంగ చరిత్రలో 2025 సంవత్సరం ఒక కీలక మలుపుగా నిలిచింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రోగ నిర్ధారణ నుంచి జన్యు సవరణ చికిత్సల వరకు... డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి స్మార్ట్ హాస్పిటల్ల వరకు ఎన్నో అద్భుత ఆవిష్కరణలు ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వైద్య సేవలను పునర్నిర్వచించాయి. గూగుల్, ఫిలిప్స్ వంటి టెక్ దిగ్గజాలు, మెడ్‌ట్రానిక్ వంటి వైద్య సాంకేతిక సంస్థలు, ప్రముఖ ఆసుపత్రులు, పరిశోధనా సంస్థల కృషితో ఈ సాంకేతిక విప్లవం సాకారమైంది.

### ఏఐ ఆధారిత రోగ నిర్ధారణలో కొత్త శకం

2025లో వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణలో ఏఐ విడదీయరాని భాగమైంది. ముఖ్యంగా రేడియాలజీ విభాగంలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్‌ల వంటి ప్రక్రియలను ఏఐ వేగవంతం, కచ్చితత్వం చేసింది.

వివరాలు 2లో..

## కాలిన వాసన ఎక్కడ వస్తోందో మీ మాటల ద్వారానే తెలిసిపోతోంది: ప్రకాశ్ రాజ్ కు విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్

- ప్రకాశ్ రాజ్, విష్ణువర్ధన్ రెడ్డి మధ్య ముదిరిన సోషల్ మీడియా వార్
- ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలతో మొదలైన వివాదం
- ప్రకాశ్ రాజ్‌ను 'అర్బన్ నక్సల్' అంటూ విమర్శించిన బీజేపీ నేత

పెన్ పవర్ డెస్క్:తనపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సుదీర్ఘ విమర్శలకు ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నిన్న ఘాటుగా స్పందించడం తెలిసిందే. '



వివరాలు 2లో..

## హాదీని చంపిన హంతకులు భారత్ కు పారిపోయారు

- హాదీ హత్య కేసు నిందితులు భారత్‌కు పరారీ
- ఈ విషయాన్ని ధృవీకరించిన బంగ్లాదేశ్ పోలీసులు
- మేఘాలయ సరిహద్దు ద్వారా దేశం దాటిన వైనం
- షేక్ హసీనా ప్రభుత్వ పతనంలో హాదీ కీలక పాత్ర
- నిందితులను అప్పగించాలని భారత్‌తో బంగ్లా సంప్రదింపులు



పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌ను కుదిపేసిన విద్యార్థి ఉద్యమ నేత షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు భారత్‌కు పారిపోయినట్లు

వివరాలు 2లో..

## విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

పెన్ పవర్ డెస్క్: విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఆమె పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని నిర్మలా సీతారామన్ కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు

వివరాలు 2లో..




## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

పెన్ పవర్ డెస్క్:అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులు వచ్చినపుడు ఈ ఫస్ట్ ఎయిడ్

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## అధికారమంటే అదే

ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తప్పులనే ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా చేస్తున్నారు. జగన్ కాంట్రాక్టర్లకు ఈ ప్రభుత్వం కూడా దోచి పెడుతుందని టీడీపీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నాటి ప్రభుత్వం ఏడిపించినట్లుగానే ఈ ప్రభుత్వం కూడా కాంట్రాక్టర్లను పక్కన పెట్టి నిధులన్నీ అమరావతిలోనే ఖర్చు చేస్తుంది. అమరావతి నిర్మాణానికి, సంక్షేమానికి చేసిన అప్పులు సరిపోతున్నాయంటున్నారు. 2014 నుంచి 2019 వరకూ కాంట్రాక్టు పనులు చేసిన టీడీపీ ముఖ్యమైన కార్యకర్తలకు కూడా ఇప్పటి వరకూ బిల్లులు రాకపోవడంతో వారు నేరుగా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. అలాగే ఇప్పుడు కూడా రహదారులను పీపీపీ పద్ధతిలో తీసుకు రావడం కూడా విమర్శలకు దారి తీసింది.

**విద్యను దూరం చేసి...**

చంద్రబాబు ప్రారంభించిన అమరావతి నిర్మాణాన్ని ఆపేయడం ద్వారా జగన్ కు నాడు నష్టం జరిగింది. జగన్ మొదలుపెట్టిన మెడికల్ కాలేజీల విషయంలో కూడా చంద్ర బాబుకు కూడా ఇలాగే జరగొచ్చన్నది సోషల్ మీడియాలో వినిపిస్తున్న అనేక కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఎయిడెడ్ విద్యా సంస్థలు మూసేసి పేదలకు నాణ్యమైన విద్య దూరం చేయడంతో పాటు నిర్బంధంగా ప్రైవేట్ విద్యా సంస్థలపై ఆధార పడేలా చేయడంతో ఉన్నత విద్యలో ఫీజు రీఎంబర్స్ మెంట్ రద్దు చేశారన్న విమర్శలను చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్నారు. జనం ఏమనుకుంటారో ఆలోచించారా అంటే, నిజమే... కొన్ని ఆలోచించి చేయాల్సిన పనులు కూడా ఉంటాయని చంద్రబాబు గుర్తు పెట్టుకుంటే మంచిదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

**ఉపాధ్యాయుల్లో అసంతృప్తి...**

నాటి జగన్ ప్రభుత్వంలో ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. నాడు ప్రవీణ్ ప్రకాష్ లేనిపోని నిబంధనలు తెచ్చి ఉపాధ్యాయులకు జగన్ ప్రభుత్వాన్ని సక్సెస్ ఫుల్ గా దూరం చేయగలిగారు. ఇప్పుడు విజయరామరాజు కూడా అదే పంథాలో కొనసాగుతున్నారు. ముస్తాబు పేరిట పాఠశాలల్లో విద్యార్థులను శుచిగా, శుభ్రంగా ఉంచడానికి చేయడాన్ని కూడా ఉపాధ్యాయులపై అదనపు భారం పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. , ఎయిడెడ్ స్కూల్స్ విషయంలో చాలా పెద్ద తప్పు జరిగింది,అలడే మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం కూడా విమర్శలకు దారి తీస్తుంది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మీద రగడ జరుగుతున్న తర్వాత ముఖ్యమంత్రికి సరైన ఫీడ్ బ్యాక్ అందడం లేదు అనిపిస్తోంది. వైసీపీ జనంలోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయింది. . ప్రైవేట్ సేవలు అంటే ప్రైవేట్ వ్యక్తులకు లబ్ది కలిగించడం అనే క్లారిటీ అందరికీ వచ్చేసినట్లే కనపించింది. ఏతా వాతా చెప్పేదేంటంటే.. జగన్ కు.. చంద్రబాబుకు పెద్దగా తేడా లేదనిపిస్తోంది.

## కాలిన వాసన ఎక్కడ వస్తోందో మీ మాటల ద్వారానే తెలిసిపోతోంది:

- మొదటి పేజి తరువాయి

'వెంటనే రియాక్ట్ అయ్యారు.. కాలిందా???" అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై విష్ణువర్ధన్ రెడ్డి ఇవాళ కౌంటర్ ఇచ్చారు. ప్రకాశ్ రాజ్‌ను 'అర్బన్ నక్సల్' అని సంబోధిస్తూ, ఆయన ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "కాలిన వాసన ఎక్కడ వస్తుందో మీ మాటల ద్వారానే తెలిసిపోతోంది అర్బన్ నక్సల్ రాజ్ గారూ" అంటూ ఘాటుగా విమర్శలు చేశారు. ఈ మేరకు విష్ణువర్ధన్ రెడ్డి ట్వీట్ చేశారు. మావోయిస్టులు ఎంతో మంది అమాయక గిరిజనులను, పోలీసులను, రాజకీయ నేతలను చంపారని, వారి హత్యలను ప్రకాశ్ రాజ్ ఎప్పుడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. అడవి బిడ్డలను ఇన్‌ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు హతమారుస్తున్నప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నక్సల్స్ లొంగిపోయేందుకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేయమని పిలుపునిస్తున్నా.. ఆ విషయాలు తెలియవన్నట్లు ఎందుకు నటిస్తున్నారని ప్రకాశ్ రాజ్ పై మండిపడ్డారు. మీరు కూడా బెంగళూరులో ఎన్నికల్లో పోటీ చేశారు కదా గుర్తుచేశారు. ఆరెస్సెస్ గురించి ప్రకాశ్ రాజ్ ఎందుకు అనుచితంగా మాట్లాడుతున్నారని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలు కూడా ఆరెస్సెస్ గొప్పతనాన్ని కొనియాడుతున్నారని

తెలిపారు. "వెలిసిపోయిన ఎర్ర పార్టీల నీడకు వెళ్లి, నాలుగు అబద్ధాలు చెప్పి ఉనికిని కాపాడుకోవడానికే మీ తాపత్రయం. మేం స్పందించి వాస్తవాలు చెబితే మీకు కాలిందా సోదరా?" అని వ్యాఖ్యానించారు. నమ్మిందే నిజమని భావించకుండా, వాస్తవ ప్రపంచంలోకి వచ్చి విషయాలు పరిశీలించి మాట్లాడితే గౌరవం దక్కుతుందని ప్రకాశ్ రాజ్‌కు హితవు పలికారు. అవసరమైతే ఈ విషయాలన్నీ కన్నడంలో కూడా రాస్తానని విష్ణు పేర్కొన్నారు.

# భారత్‌కు భయపడి బంకర్లో దాసుకోమన్నారు

- మొదటి పేజి తరువాయి

తాను ఒప్పుకోలేదని జర్దారీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ దాడులు చేసి మన సత్తా ఏంటో చూపింది. ఇండియా భీకరంగా దాడులు చేయడంతో పాకిస్తాన్ అగ్ర నాయకత్వం భయంతో వణికిపోయింది.ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్?తో పాటు పలువురు ప్రాణ భయంతో బంకర్లలో తలదాచుకున్నారు. ఈ క్రమంలోనే ఆ దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని కూడా బంకర్‌లోకి వెళ్లాలని అధికారులు సూచించారు. కానీ ఆయన అందుకు ఒప్పులేదు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే అంగీకరించారు. ) ఒక బహిరంగ

కార్యక్రమంలో ఆసిఫ్ అలీ జర్దారీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆత్మ రక్షణ కోసం బంకర్?లోకి వెళ్లాలని నా సైనిక కార్యదర్శి సూచించారు. కానీ బంకర్?లోకి వెళ్లేందుకు తాను ఒప్పుకోలేదన్నారు. ధైర్యం గల నాయకులు బంకర్లలో చనిపోరని.. యుద్ధభూమిలోనే చనిపోతారని ఆయన అన్నారు. జర్దారీ అంగీకారంతో ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ అగ్ర నాయకత్వం ఏ విధంగా భయంతో వణికిపోయిందో స్పష్టం చేస్తోంది. జర్దారీ కంటే ముందు పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా

కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్?లో భాగంగా ఇండియా చేసిన దాడుల్లో తమకు నష్టం వాటిల్లినట్లు ఆయన అంగీకరించారు. భారత కిపణి దాడుల్లో నూర్ ఖాన్ ఎయిర్ బేస్ ధ్వంసమైనట్లు ఆయన బహిరంగంగా ఒప్పుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాక్ నేతలు ఇండియా దాడులను బహిరంగంగా అంగీకరించడం గమనార్హం.

## ఐఎన్ఎస్ వాఘ్షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఉదయం నౌకాదళ జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతి.. నేవీకి చెందిన కల్వరి క్లాస్ సబ్ మెరైన్ 'ఐఎన్ఎస్ వాఘ్షీర్' లో ప్రయాణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంట నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు. గతంలో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్న సమయంలో కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ లో ప్రయాణించారు. ఇదిలా ఉండగా, ద్రౌపది ముర్ము ఇటీవల హర్యానాలోని అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ను సందర్శించిన విషయం తెలిసిందే. అక్కడ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం రఫేల్ లో ఆమె ప్రయాణించారు.

## విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

- మొదటి పేజి తరువాయి

సిద్ధంగా ఉన్నామని.. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకెళ్తూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ నిర్వహించిన 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని నిర్మలా సీతారామన్, ఇతర నేతలు, అధికారులు వీక్షించారు.

# నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...

- మొదటి పేజి తరువాయి

గారికి ధన్యవాదాలు. తరతరాలుగా కుటుంబాలు, సంఘాలు కాపాడుకుంటున్న అనేక సంప్రదాయ కళలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. నరసాపురంలో పుట్టిన క్రోచెట్ లేస్ తయారీ అటువంటి అద్భుతమైన కళారూపం" అని పేర్కొన్నారు. ఈ కళను కాపాడటమే కాకుండా, ప్రపంచానికి పరిచయం చేస్తున్న మహిళల నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినంది స్తున్నానని తెలిపారు. ఈ కళకు, కళాకారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.అంతకుముందు తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సంప్రదాయ కళలు సమాజానికి సాధికారత కల్పించడంతో పాటు ఆర్థిక ప్రగతికి ముఖ్యమైన సాధనంగా నిలుస్తాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. తరతరాలుగా ఈ కళ మహిళల చేతుల్లోనే భద్రంగా ఉంది" అని కొనియాడారు.ఈ కళను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ కలిసి పనిచేస్తున్నాయని, కళాకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాయని ప్రధాని వివరించారు. నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ కూడా లభించిందని గుర్తుచేశారు. దీని ద్వారా 500కు పైగా ఉత్పత్తులు తయారవుతున్నాయని, 250 గ్రామాల్లో దాదాపు లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## హాదీని చంపిన హంతకులు భారత్ కు పారిపోయారు

- మొదటి పేజి తరువాయి

బంగ్లాదేశ్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు (డీఎంపీ) ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.ప్రధాన నిందితులు ఫైసల్ కరీం మసూద్, అలంగీర్ షేక్‌లు మేఘాలయలోని తురా నగరంలో తలదాచుకున్నట్లు గుర్తించామని అదనపు పోలీస్ కమిషనర్ నజ్రుల్ ఇస్లాం తెలిపారు. సహచరుల సాయంతో వారు హలువాఘాట్ సరిహద్దు ద్వారా మేఘాలయలోకి ప్రవేశించారని వివరించారు. అక్కడ వారికి 'పూర్తి, 'సమి' అనే ఇద్దరు వ్యక్తులు ఆశ్రయం కల్పించారని, వారిని భారత భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నట్లు తమకు అనధికారిక సమాచారం ఉందని పేర్కొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి తమకు అప్పగించాలని అధికారిక, అనధికారిక మార్గాల ద్వారా భారత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

గత ఏడాది జులై-ఆగస్టులో జరిగిన విద్యార్థి ఉద్యమంలో హాదీ కీలక పాత్ర పోషించారు. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వ పతనానికి ఈ ఉద్యమమే కారణమైంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12న ఢాకాలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా, రిక్షాలో వెళుతున్న హాదీపై దుండగులు అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన హాదీ, సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 18న కన్నుమూశారు.ఈ హత్య కేసులో ఇప్పటివరకు 11 మందిని అరెస్ట్ చేశామని, వారిలో ఆరుగురు నేరాన్ని అంగీకరించారని పోలీసులు తెలిపారు. మరో 7 నుంచి 10 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

# త్వరలో తగ్గనున్న కరెంట్ బిల్లులు.. 2026 నుండి కొత్త ధరలు!

- మొదటి పేజి తరువాయి

ధరలు వేర్వేరుగా ఉన్నాయి. కానీ జనవరి 2026 నుండి అమల్లోకి రానున్న 'మార్కెట్ కప్లింగ్' విధానం ద్వారా అన్ని ఎక్స్ఛేంజీలలో బిడ్లను కలిపి ఒకే ధరను నిర్ణయిస్తారు. దీనివల్ల కరెంట్ ధరలు ఒకే విధంగా ఉండటమే కాకుండా కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. కరెంట్ ట్రేడింగ్ సమయంలో వసూలు చేసే చార్జెస్ (Transaction Fees) కూడా తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం యూనిట్‌కు 2 పైసలుగా ఉన్న ఈ ఫీజును 1.5 పైసలకు లేదా 1.25 పైసలకు తగ్గించేలా సమీక్ష జరుగుతోంది. దీని ద్వారా కోట్ల యూనిట్ల వ్యాపారం జరిగేటప్పుడు భారీ మొత్తంలో ఆదా అవుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగదారులకు కలిగే ప్రయోజనం ఏంటంటే విద్యుత్ పంపిణీ సంస్థలు (%ణఱంఎశీఎం%) తక్కువ ధరకే విద్యుత్తును కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. కంపెనీలకు ఖర్చు తగ్గితే ఆ ప్రయోజనం నేరుగా సామాన్య వినియోగదారులకు చేరుతుంది. అంటే మీ ప్రతినెల కరెంట్ బిల్లు తగ్గుతుంది. ఇంకా

ధరలు అందరికీ అందుబాటులో ఉండటం వల్ల విద్యుత్ సప్లయ్ లో నాణ్యత పెరుగుతుంది.

గత పదేళ్లలో భారతదేశంలో విద్యుత్ వ్యాపారం 16 రెట్లు పెరిగింది. 2023-24 నాటికి 120 బిలియన్ యూనిట్లను దాటింది. ఇంత పెద్ద మార్కెట్‌లో పారదర్శకత తీసుకురావడం వల్ల భారీ పరిశ్రమలకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ 'వన్ నేషన్ - వన్ ప్రైస్' లాంటి సంస్కరణలు కరెంట్ కష్టాలను తగ్గించడమే కాకుండా ప్రజల జేబుపై భారాన్ని కూడా తగ్గిస్తాయి.

## ఇన్‌స్టాగ్రామ్‌కు అంతరాయం... యూజర్ల ఇక్కట్లు!

- మొదటి పేజి తరువాయి

అవ్వడంలో, యాప్‌లో కంటెంట్ లోడ్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఔటేజ్‌లను ట్రాక్ చేసే వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' ప్రకారం, అమెరికా కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4:10 గంటల సమయంలో సమస్య తీవ్రస్థాయికి చేరింది. ఆ సమయంలో సుమారు 180 మందికి పైగా యూజర్లు ఫిర్యాదులు చేశారు. చాలామందికి యాప్ ఓపెన్ చేసినప్పుడు ఎలాంటి ఎర్రర్ మెసేజ్ చూపించకుండా, కేవలం తెల్లటి స్క్రీన్ మీద రిఫ్రెష్ ఐకాన్ మాత్రమే కనిపించిందని సోషల్ మీడియాలో స్క్రీన్‌షాట్లు పంచుకున్నారు.డౌన్‌డిటెక్టర్ డేటా ప్రకారం, ఫిర్యాదు చేసిన వారిలో 45 శాతం మందికి యాప్‌కు సంబంధించిన సమస్యలు, 41 శాతం మందికి లాగిన్ సమస్యలు ఎదురయ్యాయి. మరో 14 శాతం మంది తమ ఫీడ్ లేదా టైమ్‌లైన్ సరిగ్గా లోడ్ కావడం లేదని తెలిపారు. అయితే, ఈ అంతరాయం ప్రభావం భారత్‌లో చాలా తక్కువగా ఉంది. దేశవ్యాప్తంగా కేవలం 10 మంది యూజర్లు మాత్రమే సమస్యలు ఎదుర్కొన్నట్టు ఫిర్యాదు చేశారని డౌన్‌డిటెక్టర్ పేర్కొంది. దీన్నిబట్టి ఈ సమస్య కొన్ని ప్రాంతాలకే పరిమితమైనట్టు తెలుస్తోంది.

ఈ అంతరాయానికి గల కారణాలపై మాతృసంస్థ మెటా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.తితిదే, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని బీఆర్ నాయుడు తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరీ తదితరులు పాల్గొన్నారు

# వైద్య రంగంలో 2025 ఒక మైలురాయి..

- మొదటి పేజి తరువాయి

రాయల్ ఫిలిప్స్ సంస్థ ప్రవేశపెట్టిన నూతన స్కానింగ్ వ్యవస్థలు, స్కాన్ ప్రక్రియలో దాదాపు 80 శాతం పనులను ఆటోమేట్ చేస్తూ, పెండింగ్ కేసులను తగ్గించడంలో సహాయపడుతున్నాయి.

సీమెన్స్ హెల్తీనీర్స్ తీసుకొచ్చిన 'ఆప్టిక్ ఏఐ' టెక్నాలజీ, తక్కువ రేడియేషన్‌తోనే అత్యంత స్పష్టమైన చిత్రాలను అందిస్తోంది.

ఇక మెదడు స్కానింగ్‌లను విశ్లేషించే 'రాపిడ్‌ఏఐ' వంటి సాఫ్ట్‌వేర్‌లు, స్ట్రోక్ కేసులను తక్షణమే గుర్తించి, సకాలంలో చికిత్స అందేలా చేస్తున్నాయి. కేవలం కొన్ని చుక్కల రక్తంతో 15 నిమిషాల్లో మెదడు గాయాలను గుర్తించే పోర్టబుల్ టెస్ట్‌ను అబాట్ సంస్థ అందుబాటులోకి తెచ్చింది. దీంతో అనవసరమైన సీటీ స్కాన్‌ల భారం తగ్గింది. అదేవిధంగా, 'లిక్విడ్ బయాప్సీ' టెస్టుల ద్వారా రక్త నమూనాలతోనే, క్యాన్సర్ పునరావృతమయ్యే అవకాశాలను ముందే పసిగట్టడం సాధ్యమైంది. ఇంటి నుంచే గర్భాశయ క్యాన్సర్‌ను పరీక్షించుకునే 'టీల్ వాండ్' వంటి పరికరాలకు ఎఫ్‌డీఏ ఆమోదం లభించడం ఈ ఏడాది మరో ముందడుగు.

**బయోటెక్నాలజీ, వ్యక్తిగత వైద్యం**

ఈ ఏడాది బయోటెక్నాలజీ రంగంలో అద్భుతమైన పురోగతి కనిపించింది. ముఖ్యంగా జన్యు సవరణ ( ) టెక్నాలజీ కొత్త ఆశలు రేపింది. ప్రపంచంలోనే తొలిసారిగా, ఫిలడెల్ఫియా చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు 'క్రిస్పర్-క్యాస్9' టెక్నాలజీని ఉపయోగించి, అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న ఒక శిశువుకు సంపూర్ణంగా నయం చేశారు. ఇది వ్యక్తిగత వైద్యంలో ఒఒక చారిత్రాత్మక విజయం.సికిల్ సెల్ ఎనీమియా వంటి రక్త సంబంధిత వ్యాధులకు కూడా క్రిస్పర్ ఆధారిత వన్-టైమ్ చికిత్సలు అమెరికా, యూరప్‌లలో ఆమోదం పొందాయి. అయితే, వీటి ఖరీదు ఒక్కో రోగికి సుమారు 2.2 నుంచి 3.1 మిలియన్ డాలర్లు ఉండటం ఆందోళన కలిగించే అంశం.

మరోవైపు, హెచ్ఐవీ నివారణకు సంవత్సరానికి కేవలం రెండుసార్లు తీసుకునే 'లెనకాపావిర్' అనే ఇంజెక్షన్‌కు ఆమోదం లభించింది. ఇది ఎయిడ్స్ రహిత తరాన్ని సాధించే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో నిరూపించుకున్న ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ టెక్నాలజీని ఇప్పుడు క్యాన్సర్, ఫ్లూ వంటి ఇతర వ్యాధులపై పోరాటానికి కూడా విస్తరిస్తున్నారు.

**డిజిటల్ హెల్త్, టెలిమెడిసిన్**

డిజిటల్ హెల్త్ టూల్స్, టెలిమెడిసిన్ సేవలు 2025 నాటికి వైద్య రంగంలో సాధారణమైపోయాయి. అమెరికాలోని మేయో క్లినిక్ వంటి ఆసుపత్రులలో 'ఏబ్రిడ్జ్' అనే ఏఐ సిస్టమ్, వైద్యులు-రోగుల సంభాషణలను ఆటోమేటిక్‌గా రికార్డ్ చేసి క్లినికల్ నోట్స్‌గా మారుస్తోంది. దీంతో వైద్యులపై డాక్యుమెంటేషన్ భారం తగ్గి, వారు రోగులపై ఎక్కువ దృష్టి పెట్టగలుగుతున్నారు.

మరోవైపు, ఆన్‌మెడ్ సంస్థ 'కేర్‌స్టేషన్స్' పేరుతో విమానాశ్రయాలు, ఫార్మసీల వంటి బహిరంగ ప్రదేశాల్లో వాక్-ఇన్ టెలిహెల్త్ కియోస్క్‌లను ఏర్పాటు చేసింది. చైనాలో ఏకంగా 256 'ఇంటర్నెట్ హాస్పిటల్స్' ప్రారంభమయ్యాయి. ఇవి ఆన్‌లైన్ కన్సల్టేషన్లు, రిమోట్ మానిటరింగ్ సేవలను అందిస్తున్నాయి.

**వేరబుల్స్, మెడికల్ రోబోటిక్స్**

స్మార్ట్‌వాచ్‌లు, రింగులు, స్కిన్ ప్యాచ్‌ల వంటి ధరించగలిగే పరికరాలు ఇప్పుడు కేవలం ఫిట్‌నెస్ ట్రాకర్‌లుగా కాకుండా, నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ సాధనాలుగా మారాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఎప్పటికప్పుడు తెలిపే కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటర్లు , గుండె పనితీరును పర్యవేక్షించే ఈసీజీ ఫీచర్లు, రక్తపోటును కొలిచే ప్యాచ్‌లు, మూర్ఛ వచ్చే ముందు హెచ్చరించే పరికరాలు సర్వసాధారణమయ్యాయి.శస్త్రచికిత్సలలో రోబోటిక్స్ వాడకం మరింత పెరిగింది. 'ఇంట్యూటివ్ సర్జికల్' వారి 'డా విన్సీ' సిస్టమ్‌కు పోటీగా, 'మెడ్‌ట్రానిక్' సంస్థకు చెందిన 'హ్యూగో' రోబోటిక్ సర్జరీ ప్లాట్‌ఫామ్ అనేక దేశాల్లో వినియోగంలోకి వచ్చింది. ఐర్లాండ్‌కు చెందిన 'అకారా' సంస్థ అభివృద్ధి చేసిన 'వయోలెట్' అనే రోబోట్, ఆసుపత్రి గదుల్లో స్వయంగా తిరుగుతూ అతినీలలోహిత కిరణాలతో సూక్ష్మక్రిములను నాశనం చేస్తోంది.

**స్మార్ట్ హాస్పిటళ్లు**

2025లో 'స్మార్ట్ హాస్పిటల్స్' భావన వాస్తవరూపం దాల్చింది. ఈ ఆసుపత్రుల్లోని అన్ని వ్యవస్థలు, ఐఓటీ సెన్సర్లు, ఏఐ టెక్నాలజీలు ఒకదానితో ఒకటి అనుసంధానమై పనిచేస్తాయి. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా వారి ఆరోగ్యాన్ని వేరబుల్స్ ద్వారా రిమోట్‌గా పర్యవేక్షించడం సాధారణమైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా 'ఈఐఓఎస్ 2.0' అనే ఏఐ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య ముప్పులను ముందుగానే గుర్తించి హెచ్చరిస్తుంది.టెక్నాలజీ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నప్పటికీ, కొన్ని నైతిక, ఆర్థిక సవాళ్లు కూడా ఉన్నాయి. జన్యు చికిత్సల వంటి అత్యంత ఖరీదైన వైద్యం అందరికీ అందుబాటులో ఉంటుందా అనేది పెద్ద ప్రశ్న. ఏఐ అల్గారిథమ్‌లలో పక్షపాతం, డేటా గోప్యత వంటివి కూడా ఆందోళన కలిగించే అంశాలు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, వైద్యంలో మానవ సంబంధాలకు, వైద్యుడి ప్రత్యక్ష పరిశీలనకు ప్రత్యామ్నాయం లేదనేది నిపుణుల అభిప్రాయం. ఏదేమైనా, 2025లో సాధించిన పురోగతి, మానవాళికి మరింత ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలదనే బలమైన ఆశను కల్పిస్తోంది. ఈ ఆవిష్కరణల ఫలాలు అందరికీ సమానంగా అందేలా చూడటమే భవిష్యత్ ముందున్న అతిపెద్ద సవాలు.

# ఎయూలో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభించిన బిజేపి నేత కేఎన్ఆర్




**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 28 :**ఆంధ్రా యూనివర్సిటీ భాక్సింగ్ హాల్ లో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు మరియు అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం అధ్యక్షుడు డా.కరణంరెడ్డి నరసింగరావు బౌట్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జిల్లాల నుండి రెండు వందల మంది కిక్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. గెలుపొందిన వారు పిభ్రవరిలో న్యూఢిల్లీలో జరుగబోయే అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా మార్చిలో బెంగుళూరులో జరగనున్న కేలో ఇండియా సౌత్ ఇండియా మహిళా కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయి రిఫరీలుగా ఎంపికైన వారిని సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు ఆనంద్ బాలు ,జోగారావు కోచ్లు సునీల్,శరత్,అనీల్, నర్సింహారావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్,




★ విశాఖపట్నం యొక్క ప్రత్యేక సర్వ సభ్య

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 28**

రామా టాకీస్ రోడ్డులో గల డా. బి. ఆర్. అంబేడ్కర్ భవనం లో జరిగింది. ఈ సమావేశానికి బ్యాంకు అధ్యక్షులైన జె.వి.సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ భారత ప్రభుత్వం 2020 లో ఆర్డినెన్సు స్థానంలో బిల్లుని ప్రవేశపెట్టి, చర్చ లేకుండానే సహకార చట్టాన్ని ఆమోదించిందని, ఇటీవల కాలంలో ఆ సవరణలలోని కొన్ని అంశాలపై తే. 29-07 మరియు 10-12-2025 న రెండు నోటిఫికేషన్ లను జారీచేసి అమలు చేసేందుకు సిద్ధమైందని, ఈ నిబంధనల ద్వారా సహకార సంస్థల పాలకవర్గ పదవీకాల పరిమితిని నిర్దేశించటం మరియు పాలక వర్గ సభ్యుల పదవుల రద్దుకు ఆదేశించే అధికారాలను రిజర్వ్ బ్యాంకుకు దఖలు పరిచిందని, వీటివల్ల సహకార రంగానికి జరుగుతున్న నష్టాలకు, సభ్యుల ప్రజాస్వామిక హక్కులకు కలుగుతున్న విఘాతం తదితర అంశాలను కూలంకషంగా చర్చించటానికి, తగు నిర్ణయాలు తీసుకోవటానికి ఈ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఈ సమావేశం లో బ్యాంకు అన్ని బ్రాంచీలకు చెందిన సంప్రదింపుల కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియ పరిచి, పాలకవర్గానికి మార్గదర్శనం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

బ్యాంకు ఉపాధ్యక్షులు మరియు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ డైరెక్టర్ అయిన చలసాని రాఘవేంద్ర రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సహకార చట్టాలకు చేసిన సవరణల గురించి, వాటివల్ల సహకార రంగం లో జరిగే ప్రతికూల ప్రభావాల గురించి, ఈ సవరణలు, నోటిఫికేషన్ లపై వివిధ రాష్ట్రాల అర్బన్ బ్యాంకు ఫెడరేషన్ సమావేశాలలో చేసుకున్న తీర్మానాల గురించి, నాఫ్కాబ్ సమావేశం లో జరిగిన చర్చ గురించి వివరించారు. నాఫ్కాబ్ ఈ సమస్యలపై ఒక ఉప. సంఘాన్ని ఏర్పాటు చేసిందని, ఆ నివేదిక ననుసరించి తగు నిర్ణయాలు తీసుకుంటుందని, 16-12-2025 తేదీన విజయవాడ లో మన రాష్ట్ర ఫెడరేషన్ సమావేశమై కేంద్రప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించిందని, దేశం లోని అన్ని ఫెడరేషన్ లు, రాష్ట్రాలలోని అన్ని అర్బన్ బ్యాంకులు సభ్యుల సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని తెలిపారు. ఈ చట్టాలపై మద్రాస్ హైకోర్టు లో విచారణ జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలను నిలుపుదల లేదా రద్దు చేసేవరకు అవసరమైతే న్యాయ పోరాటం చేయాలని దానికి తగు తీర్మానాలు చేయాలని సూచించారు.

బ్యాంకు పూర్వ అధ్యక్షులు మరియు మార్గదర్శకులు అయిన మానం ఆంజనేయులు మాట్లాడుతూ సహకార చట్ట సవరణలు సహకార సంఘాల స్వయం ప్రతిపత్తిని హరించే విధంగా ఉన్నాయని, సహకార స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని, ఇది జాతీయ సమస్య అని, వీటి అమలును గట్టిగా వ్యతిరేకించాలని, ఈ సమస్యలకు తగు పరిష్కారాలను సూచించాలని తెలిపారు. 2025 వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం గా ప్రకటించినప్పటికి, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు సహకార సంస్థలను నిర్వీర్యం చెయ్యటానికి, పాలక వర్గాలను నియంత్రించటానికి, సభ్యుల ప్రయోజనాలను దెబ్బ తియ్యటానికి దురాలోచనలు చేస్తున్నాయని తెలిపారు. అందువల్ల సహకార బ్యాంకులు సుప్రీమ్ కోర్టు కైనా వెళ్లి న్యాయ పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు.

బ్యాంకు పాలకవర్గం సభ్యులు సి. ఆర్. సుకుమార్ ఈ చట్టాలలోని న్యాయపరమైన ఇబ్బందులను వివరించారు. బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఇతర పాలకవర్గ సభ్యులు కూడా ఈ చట్ట సవరణల వల్ల సహకార రంగానికి జరిగే నష్టాలను విశదీకరించారు

బ్యాంకు యొక్క అన్ని బ్రాంచీల ప్రతినిధులు సమావేశం లో పాల్గొని ఈ సవరణల పై దేశంలోని అన్ని సహకార సంస్థలతో సమన్వయము చేసుకొని న్యాయ పోరాటం చేయాలనీ, మన బ్యాంకు సభ్యులను చైతన్య పరుస్తామని, పాలకవర్గం తీసుకొనే ఎటువంటి చర్యలకైనా తమ సంఘీభావం, మద్దతుగా ఉంటుందని తెలియజేసారు. తద నుగుణంగా పాలకవర్గం చేసిన తీర్మానాలకు తమ ఆమోదం తెలిపారు. జాతీయ అర్బన్ బ్యాంకుల సమాఖ్య (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్) కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు తో చర్చలు జరిపి సహకార బ్యాంకులకు హాని చేసే బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణల అమలు నిలుపుదలకు తక్షణమే చర్యలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది.

సమావేశంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులైన .సి. కృష్ణమోహన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు

సహకార వ్యవస్థ మౌలిక స్వరూప, స్వభావాలకు హాని కలిగించే ప్రభుత్వ చర్యలను సమావేశం ఖండిస్తూ, రిజర్వు బ్యాంకు ఈ సవరణపై మద్రాసు హైకోర్టు తీర్పు వచ్చేవరకు వేచి చూడకుండా అమలుకు ఒత్తిడి చేయడం సరికాదని, ప్రజాస్వామిక సంస్థల నిర్వహణలో మితిమీరిన జోక్యం వాటికి హాని కలిగిస్తుందని గుర్తించాల్సిందిగా కోరుతూ సమావేశం తీర్మానించింది.

ఈ అంశంలో ఇతర సహకార బ్యాంకులు, సహకార బ్యాంకుల ఫెడరేషన్లతో కలిసి బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలో చేసిన సవరణలు రద్దు కొరకు కృషి చేయాలని, న్యాయపరమైన చర్యలు సహా అన్ని రకాలుగా సహకార సంస్థల రక్షణకు కృషి చేయాలని పాలకవర్గానికి నిర్దేశిస్తూ ప్రత్యేక సర్వసభ్య సమావేశం తీర్మానిస్తున్నది.

ముఖ్య కార్యనిర్వాహణాధికారి ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్



## ఘనంగా కందికొత్తల ఉత్సవాలు.

**గుమ్మలక్ష్మీపురంల డిసెంబర్ 28.పెన్ పవర్.** ఆదివాసీ గిరిజనులు సాంప్రదాయ ఉత్సవమైన కందికొత్తల పండగ ఘనంగ నిర్వహించారు.గుమ్మలక్ష్మీపురం మండలలో గల స్థానిక హెచ్ గ్రౌండ్ మైయిదానంలో ఆదివారం నాడు ఆదివాసి గిరిజన సంగం నాయకులు ఆధ్వర్యంలో కందికొత్తలు ఘనంగా జరిగాయి.చుట్టు ప్రకల నుండి ఆదివాసీ గిరిజన ప్రజలు గొడాలమ్మను,సత్రమ్మను డప్పుల చప్పులతో తమ సంప్రదాయం వేసాధారణలతో దింసా నృత్యలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి కుటుంభ సమేతంగా పాలుగోన్నారు.జిల్లా కలెక్టర్ ఆదివాసి గిరిజన ప్రజలతో కలసి దింసా నృత్యం చేసి ఆయన తుడుం వాయించారు.ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం చాలా ఆనందంగా ఉందని గిరిజన సంప్రదాయాలను నేను ఆరాధిస్తున్నానని అన్నారు.తాము పండించే పంటలను ముందుగా ఆరాద్య దైవంగా కొలిచే కొండ దేవతలకు నైవేద్యం పెట్టిన తరువాత వారు స్వీకరిస్తారు.ఇంతటి గొప్ప సాంప్రదాయాన్ని మనందరం గౌరవించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ఆదివాసి గిరిజన ప్రజలతో కలసి సతీసమేతంగా దింసా నృత్యం చేశారు.ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘ నాయకులు ఆదివాసి గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో ఇక విద్యుత్ కోతలే లేవు

**323 కెవి మొబైల్ జనరేటర్ అందుబాటులో కి తీసుకొచ్చేందుకు చర్యలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 28** :కింగ్ జార్జ్ ఆసుపత్రి లో విద్యుత్ కోతల వల్ల రోగులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా 323 కెవి సామర్థ్యం గల మొబైల్ జనరేటర్ ట్రైలీ జనరేటర్ ను అందు బాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభిం చింది.గత రెండు నెలల క్రితం కేజీహెచ్ క్రిటికల్ కేర్ బ్లాక్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల సమ యంలో పైప్‌లైన్ పగిలి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, డిప్యూటీ కలెక్టర్ అడ్మినిస్ట్రేటర్ బి.వి.రమణ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా రాజేంద్రప్రసాద్, భావనగర్ వార్డు లకు అవసరమైన విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగేందుకు ఈ నూతన జనరేటర్‌ను విని యోగంలోకి తీసుకువచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం సిఎస్ సిటార్ బ్లాక్‌లో సోలార్ విద్యుత్ ద్వారా ఆదాయ భవనానికి సరఫరా కొనసాగుతోంది. కేజీహెచ్‌లో మొత్తం 10 జనరేటర్లు ఉండగా, వీటి సామర్థ్యం 2333 కెవి. ఇందులో 1690 కెవి సామర్థ్యం గల ఆరు జనరేటర్లు ఇప్పటికే సమకూర్చినట్లు అధికారు లు వెల్లడించారు. అదనంగా బ్యాకప్‌గా 323 కెవి సామర్థ్యం గల మూడు మొబైల్ జనరేట ర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతు న్నారు. దీని ద్వారా ఐసీయూల్లో చికిత్స పొందు తున్న రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడనున్నారు.అలాగే త్వరలో పలు వార్డుల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేం దుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సిఎస్.ఆర్ నిధుల ద్వారా అవస రమైన నిధులు సమీకరించి వాటిని కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, అడ్మినిస్ట్రేట ర్ బి.వి.రమణ మాట్లాడుతూ, రోగులకు ఎక్క డా ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించినట్లు వెల్లడించారు.

# నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

- ★ ప్రజా సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం
- ★ అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ వినియోగించాలి
- ★ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 28 :**విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధి ర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుం చి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం కొనసాగు తుందని, అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరి స్తారని చెప్పారు.ప్రజలు తమ పూర్తి వివరాలతో పాటు సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించాలని, గతంలో ఇచ్చిన అర్జీలపై ఫి ర్యాదు చేసినవారు సంబంధిత రసీదు/స్లిప్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి సంబంధించిన సమాచారం ఫోన్‌కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయబడు తుందని, అందుకే అర్జీదారులు తమ మొబైల్ ను తరచూ పరిశీలించాలని పేర్కొన్నారు.

అర్జీలపై జారీ చేసే నోటీసులు, ఎండార్స్‌మెంట్ లు వాట్సాప్ ద్వారా పంపిస్తున్నామని, అలాగే రిజిస్టర్ పోస్టు ద్వారా సంబంధిత చిరునామా లకు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్జీ దాఖలు చేసే సమయంలో ఫారం సరైన విధంగా పూర్తిగా పూరించాల్సిన అవసరం ఉందన్నారు. పునరావృత అర్జీలకు పాత రసీదును జతచేయాలని సూచించారు. జిల్లా ప్రజలు ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**1100 కాల్ సెంటర్ సేవలు వినియోగించాలి:**

అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా ఫిర్యాదుల స్థితిగతులపై సమాచారం తెలుసుకో వాలన్నా 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 నంబ ర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. అలాగే అర్జీలను ఆన్‌లైన్‌లో నమో దు చేసుకునేందుకు మీకోసం .ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రజ లు ఈ సేవలను వినియోగించి తమ సమస్య లకు వేగంగా పరిష్కారం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బయలుకించంగి లో కోడిపందాలు,

## పేకాట శిబిరాలపై పోలీసుల దాడి.



★ 8 ద్విచక్ర వాహనాలు ★ 4 నాలుగు పందెం కోళ్ళు

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 28:-** చింతపల్లి మండలంలో చౌడుపల్లి పంచాయతీ, బయలుకించంగి గ్రామ శివార్లలో గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకుఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమ జూదాలకు ఆడేవారికి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. చింతపల్లి సబ్‌డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు, సీఐ ఎం. వినోద్‌బాబు పర్యవేక్షణ లో సబ్ ఇన్స్పెక్టర్%-%2 ఎం.వెంకటరమణనేతృత్వంలో పోలీస్ సిబ్బంది కోడిపందాల శిబిరాలపై దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో ఎనిమిది ద్విచక్ర వాహనాలు, నాలుగు కోడి పుంజులు, రూ.1,800 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తూ పేకాటలకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామ శివార్లలో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి జూదానికి పాల్పడుతున్నట్లు గుర్తించి దాడులు చేపట్టినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్సై వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కోడిపందాలు, పేకాటలు, ఇతర జూదాలు నిర్వహిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ దాడి కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ జూదాలపై నిఘా మరింత కట్టుదిట్టం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# మకరజ్యోతి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 28)** :నర్సీపట్నంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీస్వామి అయ్యప్ప దేవాలయంలో జరిగే మకరజ్యోతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల వివరాలను వివరించారు. ?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 1983లో స్థాపించబడిన నర్సీపట్నం శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఉత్సవాల వివరాలు:

జనవరి 14 నుండి 16 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి స్వామివారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు జరుగుతాయన్నారు.

జనవరి 15 (గురువారం): సాయంత్రం 5 గంటలకు కేరళ వాయిద్యాలు, భజన బృందాలతో స్వామివారి రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుంది. రాత్రి 7 గంటలకు జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఐజీ కె. సత్యనారాయణ, సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో, సినీ నటుడు శ్రీ సత్యసాయి శ్రీనివాస్, సినీగాయకుడు దొంతం శెట్టి ధీరజ్, మా టివి సింగర్ జీ.వి. శ్రీకీర్తి లకు సన్మానం, శ్రీ గజముఖ నృత్య అకాడమీ వారిచే క్లాసికల్ డ్యాన్స్ ప్రదర్శన ఉంటుంది.

జనవరి 16 (శుక్రవారం): రాత్రి 7 గంటలకు ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ పండు మాస్టర్, పల్సర్ బైక్ ఝాన్సీ, మణికంఠ, రిషిఖ, జబర్దస్త్ మరియు ఢీ-20 ఫేమ్ ఆర్టిస్టులతో బాలు రైడర్స్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ఈ మహోత్సవాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు, టి.డి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ దంపతులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు పర్యవేక్షించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా కూరగాయలు వితరణ.

* కోరిబిల్లి కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో హుకుంపేట గ్రామస్తులు సింహాచలం దేవస్థానానికి అందుచేత.



**హుకుంపేట డిసెంబర్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రానికి చెందిన పలువురు ముక్కోటి ఏకాదశి సందర్భంగా కూరగాయలను. శ్రీ వరాహ నరసింహస్వామి దేవస్థానానికి అందజేశారు ఈ సందర్భంగా కోరుమిల్లి కనకమహాలక్ష్మి మాట్లాడుతూ హుకుంపేట గ్రామ ప్రజలు సహకారంతో ప్రతి ఏడు కూరగాయలు అందజేయడం ఎంతో సంతోషకరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుమ్మడికాయలు చింతకాయలు ముల్లంగి క్యాబేజీ. తీదుంపలు. వంటి కూరగాయలు అందజేశామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కోరిబిల్లి కనకమహాలక్ష్మి కోరిబిల్లి రామరాజు. బేకరీ గణేష్ బాలు కోత్తా కామరాజు మీసాల గంగరాజు. నీరు బిల్లీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు చట్టాలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించిన ఏయూ ప్రతినిధి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 28**:ఆంధ్ర యూనివర్సిటీ దుర్గాబాయి దేశముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీ సెంటర్‌కు చెందిన రీసెర్చ్ అసిస్టెంట్ చల్లంగి ఉషారాణి గూడెం కొత్త వీధి మండలం మాలిగూడ గ్రామం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ చట్టాలు, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ ఆరోగ్య సంరక్షణపై సూచనలు చేశారు. ముఖ్యంగా రోజువారీ జీవనశైలిలో పాటించాల్సిన పరిశుభ్రత చర్యలు, ఆరోగ్య సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మహిళల సామాజిక, ఆరోగ్య అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన జనసైనికులు



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 28)** :నర్సీపట్నం పరిసర ప్రాంతంలోని సుమారు 50 మంది అనాధ పిల్లలకు అవసరమైన దుస్తులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన సూర్యచంద్ర పంపిణీ చేశారు. పిల్లలకు కొత్త దుస్తులు అందజేయడంతో పాటు, వారితో మమేకమై వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్‌పై ఆరా తీశారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, ఎప్పటికప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సేవాభావమే జనసేన పార్టీ మూల సిద్ధాంతమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తన స్థాయికి తగ్గట్టుగా అవసరమైనవారికి సహాయం చేయాలన్నారు. అనాధ పిల్లలు కూడా సమాజంలో గౌరవంగా బ్రతికే హక్కు కలిగి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ముందుకు రావాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్న సూర్యచంద్ర చర్యలు నియోజకవర్గ ప్రజల్లో మంచి స్పందనను రాబట్టాయి. నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి.పట్నంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు......



**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 28):** పేద ప్రజలకు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట,ఉండడానికి ఇల్లు అనే నినాదంతో పార్టీని స్థాపించి,పేద ప్రజలకు మేలు చేయాలని ఏకైక లక్ష్యంతో,ప్రజా సంక్షేమ లక్ష్యంగా పెట్టుకుని పని చేసిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుని ఎంబీ.పట్నం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లి బాపన్నాయుడు, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వర్రే తాతబ్బాయి అన్నారు. ఆదివారం ఎంబీ.పట్నం గ్రామంలో వారి మీడియాతో మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసి త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని వారు తెలియజేశారు.కుసిరెడ్డి విష్ణుమూర్తి,పల్లి శ్రీనివాసరావు, రాయపురెడ్డి వెంకటరమణ,మామిడి నూకరాజు,వర్రే చరణ్ కుమార్, చింతలపూడి సాంబమూర్తి,పోలుపర్తి రంగబాబు,గాడి వీరన్న, కుసిరెడ్డి దొంగబాబు, నిరుద్యోగి వెంకటరమణ,మందూరి లో సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 9 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి త్వరలో ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం సభ్యుల ఆత్మీయ కలయిక



-ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్

**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 28** మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డు పరిధిలో శ్రీ కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి సంఘం సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మకి ఆత్మకలియ ఏర్పాటు చేయడం ఒక మంచి కార్యక్రమమని ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన సంఘం సభ్యులకు ధన్యవాదములు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమం లో వడ్లపూడి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతికి వార్డెన్, హెచ్ఎంల నిర్లక్ష్యమే కారణం?





* సీపీఐ కార్యకర్తల ఆరోపణ

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ డిసెంబర్ 28**:జీకే వీధి మండలం సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న పాంగి.నిర్మల(11) ఆదివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందిందని హాస్టల్ వెల్ఫేర్ అధికారిని నాగ శకుంతల తెలిపారు. నిర్మలకు శనివారం జ్వరంగా ఉండటంతో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లామని,జ్వరం లేకపోయినప్పటికీ హిమోగ్లోబిన్ 4.5 శాతం ఉండటంతో రక్తం ఎక్కించాలని వైద్య సిబ్బంది సూచించారన్నారు. ఆదివారం ఉదయం పాఠశాలలో ఒక్కసారిగా నిర్మల పడిపోవడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యాధికారి నారాయణరావు పరీక్షించి అప్పటికే నిర్మల మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. విద్యార్థిని మరణానికి ఆశ్రమ పాఠశాల వసతి గృహం వార్డెన్, హెచ్ఎం కారణంగా సీపీఐ మండల కార్యదర్శి భగవాన్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి దశరథ్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు ఆరోపించారు. తల్లితండ్రులకు ముందస్తు సమాచారం ఇచ్చుంటే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వార్డెన్, హెచ్ఎంలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిర్మల కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## చోడిరాయి గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 28**:జీకే వీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ పరిధిలోని చోడిరాయి గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు బుల్లిబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిల్లో సొన్ను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం, స్వాతంత్ర్య ఉద్యమంలో పార్టీ పాత్ర, దేశ అభివృద్ధికి చేసిన సేవలపై వక్తలు ప్రసంగించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీలేరు, ధారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బీసీసెల్ కార్యదర్శి కారే శ్రీనివాస్, పూజారి బాబురావు, పోతురాజు మల్లుదొర, అల్లంగి రాజు తదితరులు హాజరయ్యారు.

## విజయవాడ అనాథాశ్రమంలో మనం సేవా సొసైటీ ట్రస్ట్ సేవా కార్యక్రమం



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 28:**-మనం సేవా సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఒక అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించారు. ఈ ట్రస్ట్ వ్యవస్థాపకులు పెదిరెర్ల గౌతమ్ నరేంద్ర మహర్షి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సేవా కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లలతో సమయం గడపడం, చెట్లను నాటడం, పిల్లలకు ఆటబొమ్మలు పంపిణీ చేయడం, భోజనం అందించడం, అలాగే పాడైపోయిన ఫర్నిచర్‌ను మరమ్మతులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో చదువుతున్న మనం సేవా సొసైటీ ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొని సేవా భావాన్ని చాటుకున్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## బాలిక మృతికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

* సీపీఎం పార్టీ గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 28:**జీకే వీధి మండలం సీలేరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న నందిని అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, ఆమె కుటుంబానికి తక్షణమే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సీపీఎం గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు డిమాండ్ చేశారు.ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గాలికొండ పంచాయతీ గేజింగ్ గ్రామానికి చెందిన నందిని సీలేరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం పొందుతోందని తెలిపారు. బాలిక మృతి చెందినట్లు సమాచారం అందగానే వెంటనే ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించానన్నారు.శనివారం నందిని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వార్డెన్ నాగశకుంతల వెంటనే స్పందించి సీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు, చికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. వైద్య పరీక్షల్లో నందిని రక్తహీనతతో బాధపడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారన్నారు.వార్డెన్ నాగశకుంతల విద్యార్థినుల బాగోగులను సక్రమంగా చూసుకుంటున్నారని, పాఠశాలలో ఎటువంటి సమస్యలు లేవని ఆయన స్పష్టం చేశారు. నందిని తండ్రి సుబ్బారావు నిరుపేద గిరిజన కుటుంబానికి చెందినవారని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి నందిని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి వారికి వెండి వస్తువుల సమర్పణ



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 28)** :నర్సీపట్నం మండలం కొత్త బైపురెడ్డిపాలెం బ్రిడ్జి వద్ద వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన వెండి వస్తువులను ఆదివారం ఉదయం అలంకరించారు. ధనుర్మాసంలో భక్తులు సమర్పించిన కానుకలను స్వామివారికి అలంకరించడంతో స్థానికులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి సమర్పించిన శంఖు, చక్ర, కమల హస్తాలను, వక్ష స్థలమును భక్తులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు శేషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మూలమూర్తులకు అలంకరించారు. ప్రముఖ దంత వైద్యులు బొంతు జగదీష్ బాబు శంఖ హస్తం, శ్రీశైలపు త్రినాధరావు చక్ర హస్తాన్ని, గ్రంధి నగేష్ కుటుంబసభ్యులు వక్షస్థలాన్ని సమర్పించగా, మరికొంతమంది సభ్యులు సమర్పించిన వెండితో కమల హస్తాన్ని ఆలయకమిటీ వారు తయారు చేయించారు. మోటమర్రి శ్రీధర్ కుటుంబసభ్యులు ఇత్తడి మకర తోరణాన్ని సమర్పించారు. ఈ వస్తువుల అలంకరణతో స్వామి వారు దేదీప్యమానంగా విరాజిల్లుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

## 48వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన గంకల

* ఆదివారం అయినప్పటికీ స్థానికులతో కలిసి రోజంతా వార్డులోనే పర్యటనలో ఉన్న గంకల



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 28:** జీవీఎంసీ 48వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను 48వ వార్డు కార్పొరేటర్,బిజెపి ఫ్లోర్ లీడర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ఆదివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. వార్డులో అభివృద్ధి పనులు జరగక ఇబ్బందులు పడుతున్నారని గంకల కవిత అప్పారావు యాదవ్ చేపట్టిన గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు మేరకు జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి నిర్మాణాలు చేపతున్నామని గంకల పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభివృద్ధి పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎస్ఆర్ నగర్ లో పర్యటించినప్పుడు డ్రైనేజీ సమస్య ఉందని ప్రజలు ద్వారా తెలుసుకొని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు.డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను స్పెషల్ డ్రైవ్ పెట్టి తొలగిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వినతి పత్రాలు అందజేశారని,వినతి పై స్పందించి జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి వార్డులో పేద ప్రజలకు అందుబాటులో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఆదివారం అయ్యినప్పటికి ఉదయం నుంచి సాయంత్రం వరకు నేరుగా వార్డులో పర్యటన చేసి ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు.వార్డు అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉన్నామని గంకల తెలిపారు.ఏఎస్ఆర్ నగర్ లో డ్రైనేజీ సమస్య ఉందని డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను స్పెషల్ డ్రైవ్ పెట్టి తొలగిస్తామన్నారు.వార్డు ప్రజలకు ఏ సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల పేర్కొన్నారు. వార్డు ప్రజల కోరిక మేరకు జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్ కు ఏఎస్ఆర్ నగర్ ప్రజలు అభినందనలు తెలిపారు.

# క్వారీ మార్కెట్ సెంటర్లో డీజీ లక్ష్మీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

* ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 28:**ప్రజలకు డిజిటల్ సేవలు అందిస్తూ, పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించేలా డీజీ లక్ష్మి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. క్వారీ మార్కెట్ సెంటర్ వద్ద డీజీ లక్ష్మీ కామన్ సర్వీస్ సెంటర్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ రాహుల్ మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొదుపు సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. స్వయం సహాయక సంఘం సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి డీజీ లక్ష్మి మంచి అవకాశమన్నారు. ఈ సెంటర్ ద్వారా విద్యుత్ బిల్లులు, ఆస్తి, నీటి పన్ను, రైలు, బస్సు టికెట్లు, టెలిఫోన్ బిల్లు, కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు, బీమా చెల్లింపులు, వ్యవసాయం, ఆరోగ్యం తదితర 250 రకాల సేవలు పొందవచ్చన్నారు. తొలుత జిల్లాకో మోడల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుండగా, తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి నగరంలోని క్వారీ మార్కెట్ సెంటర్లో ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. త్వరలో మరో 261 సెంటర్లు నగరవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. ప్రతినెల రూ. 30 వేల నుంచి 40 వేల వరకు ఆదాయం ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. కియోస్క్, ప్రింటర్ తదితర పరికరాల కొనుగోలుకు రూ. 2.92 లక్షల రుణం ఇస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుని పొదుపు సంఘాల మహిళలు జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, నగర పాలక అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ భావనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కృషి

ఆలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ పెన్ పవర్, డిసెంబర్ 28:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కాకినాడ రూరల్ మండలం సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు.సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానంలో గోశాల, గృహ సంకల్ప స్థానము,ఊయల మండపం, తులాబారం,సుదర్శన యాగశాల, ప్రసాదం కౌంటర్లను ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆర్. శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ, అతి పురాతనమైన ఎంతో మహిమ కలిగిన శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయ విశిష్టతను దేశం నలుమూలల చాటి చెప్పేందుకు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును కోరినట్లు తెలిపారు. ఆలయంలో నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తున్న ఈవో శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.దేవస్థానానికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని, కూటమి ప్రభుత్వంలో ఆలయ భూముల కబ్జాలు జరిగితే సహించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆలయ పాలక మండలి సభ్యులను త్వరలోనే నియమించడం జరుగుతుందని తెలిపారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉన్నట్లుగా ఇక్కడ కూడా గృహ సంకల్ప స్థానము, తులాబారం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శిరంగు శ్రీనివాస్,నందిపాటి అనంతలక్ష్మి, త్రిమూర్తులు,పుల్ల శ్రీరాములు,బన్ను, రాందేవు సీతయ్యదొర,పుల్ల వీరబాబు, కర్ని శ్రీనివాస్,మానేపల్లి బాబ్జీ, బస్సా చంటిబాబు,దినవహీ పేరు బాబు, మామిడాల శ్రీనివాసరావు,పాండ్రంకి రాజు,పుల్ల శ్రీను,వాసంశెట్టి వెంకటేశ్వర రావు,గుత్తుల శ్రీను,గోవింద్,దాసరి శివ, జీని శ్రీను,సోదే ముసలయ్య, భాస్కర్ తదితర కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నగదు స్వాధీనం



**సీతానగరం, పెన్ పవర్ డిసెంబర్ 28:**మండల పరిధిలోని మిర్తిపాడు కూనవరం గ్రామాల సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని రావడంతో సీతానగరం ట్రైనీ ఎస్సై బి. సురేష్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై సిబ్బందితో దాడి చేసి పది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ట్రైనీ ఎస్సై మాట్లాడుతూ పేకాట రాయుళ్ల వద్ద12,500నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో గ్యాంబ్లింగ్ మట్కా,ఇతర అక్రమ కార్యకలాపాలపై ఇకనుంచి నిరంతర కట్టుదిట్టమైన నిఘా ఉంచుతామని తెలిపారు. కావున మండల ప్రజలందరూ కూడా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆసక్తి చూపకుండా చట్టాన్ని గౌరవిస్తూ చట్టపరిధిలో అందరూ జీవించాలని తెలిపారు.ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే మా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారమిచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుదామని తెలిపారు.

## కిర్లంపూడి వాసవీ మాత ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు.

* అమ్మవారిని దర్శించుకున్న జగ్గంపేట సి ఐ, వై.ఆర్.కె, శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ ఐ, జి సతీష్.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 28**:మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రపాలకుడైన శ్రీ సుదర్శన విష్ణుమూర్తికి ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.
ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకములు, శ్రీ చక్ర అర్చన కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సుదర్శన విష్ణుమూర్తికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య యూత్ సభ్యులు ధనుర్మాస పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నంబూరి సుబ్రహ్మణ్యం, కడిమిశెట్టి మణికంఠ దంపతులు పీటలపై ఆశీనులై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కిర్లంపూడి ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ధనుర్మాస పూజలను పురస్కరించుకుని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్,వై ఆర్ కె శ్రీనివాస్ కిర్లంపూడి ఎస్సై, జి సతీష్ తమ సిబ్బందితో వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ, వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించడమే కాకుండా, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు,మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్, టిడిపి నాయకులు తూము కుమార్ గుడాల రాంబాబు కాళ్ల వెంకటేష్
తోట వరుణ్, దిడ్డి చిట్టిబాబు లక్కోజు కోటి,కొల్లా సూరిబాబు,సంఘన వెంకటేశ్వరరావు ఆడారి నానాజీ గ్రామ పెద్దలు ఆర్యవైశ్య ప్రముఖులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వేటమామిడి జంక్షన్లో అడ్డతీగల ఎస్సై ముమ్మరంగా వాహనాలు తనిఖీ..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్, 28:** అడ్డతీగల ఎస్సై వినోద్ ఆధ్వర్యంలో ఆదివారం వేటమామిడి జంక్షన్లో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం వాహన పత్రాలను పరిశీలించారు. పత్రాలు సరిలేని వారికి అపరాధరూపం విధించారు. అసలే చలికాలం కావడంతో విపరీతమైన మంచు కురవడంతో వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని ఎస్ఐ వాహనదారులకు సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో సాయంత్రం 4 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు విపరీతమైన చలి,మంచు తెరలు కమ్ముకోవడంతో ఎదుటి మనిషి కనపడని పరిస్థితులు నెలకొన్నాయి, అయితే కొద్ది మంది యువత అధిక వేగంతో వాహనాలు నడుపుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని వినోద్ తెలిపారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ అడ్డతీగల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్28:** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి,ఎమ్మెల్సీ అనంత.ఉదయ భాస్కర్ మధ్య గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో మాటల తూటాలు పేలుతున్నాయి. ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ, ఆదివారం అడ్డతీగల పోలీస్ స్టేషన్లో ఎస్సై వినోద్ కు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా. వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ అనంత. ఉదయభాస్కర్ తరచూ ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి కొంతమంది అధికారుల దగ్గర లంచాలు తీసుకుంటున్నారు, అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని దీనివలన నియోజకవర్గంలో లేనిపోని అలజడి సృష్టిస్తున్నారని, ఈనెల 25వ తేదీ రంపచోడవరం మండలం ఐ. పోలవరం గ్రామంలో ఎంపీపీ బంధం. శ్రీదేవి ఇంటి ఆవరణంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి లేనిపోని ఆరోపణలు చేశారని, దీనివల్ల ఎమ్మెల్యే శిరీష దేవికి భంగం వాటిల్లే విధముగా రాజకీయ దురుద్దేశంతో వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జార గడ్డ. మాణిక్యాలరావు, మహిళా అధ్యక్షురాలు వై.రత్నకుమారి, చెక్కా. వెంకటరమణ, ఎం.వి.వి పైడియదొర, పి.ఈశ్వర్ రెడ్డి, ఎస్. రాజా, ఏ. శ్రీను,బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ సేవలు హర్షనీయం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 28:** కోనసీమ ప్రాంతంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొబ్బరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మంచి సేవలు అందించారని పలువురు కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి లో ఉన్న ఆయిల్ ఫెడ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా పండే కొబ్బరి కి మద్దతు ధరలను ప్రకటించి ఆయిల్ ఫెడ్ ద్వారా నేరుగా కొబ్బరి రైతులనుండి కొబ్బరిను కొనుగోలు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని దీనిలో భాగంగా ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఉప్పాడ సుధాకర్ రావు ఇటీవల చేశారు. అంబాజీపేట కొబ్బరి రైతులు ఆధ్వర్యంలో ఆయనను ఆదివారం ఘనంగా సత్కరించారు. అంబాజీపేట కృషి వల్ల కోకోనట్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి
వీర రాఘవులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర రావు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతం రైతుల ఆప్యాయత లను మర్చిపోలేనని ఆయిల్ ఫెడ్ మేనేజర్ గా రైతులకు సేవలు అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అరిగెల సూరిబాబు, ముత్యాల జమీలు, అడ్డాల గోపాలకృష్ణ, మైపాల తాతాజీ, గుత్తుల చంటి, కొబ్బరి రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంత బాబు పై కూటమి నాయకులు ఫిర్యాదు

**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** రంపచోడవరం ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పై కేసు నమోదు చేయాలని కూటమి నాయకులు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కేసు నమోదు చేయాలని వై రామవరం మండలం కూటమి నాయకులు వై. రామవరం పోలీస్ స్టేషన్లో ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగిందని వై.రామవరం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు పొత్తూరు కాంతారెడ్డి తెలిపారు. ఆదివారం కూటమి నాయకులు రెడ్డి సత్యనారాయణ, పల్లాల స్వామి రెడ్డి, చోడి బుల్లి దొర, కురసం సుబ్బన్న దొర, నాగేశ్వరరావు, పల్లాల కృష్ణారెడ్డి, బచ్చుల వెంకటరెడ్డి, కారం భద్ర రావు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారన్నారు.



## తండ్రి కొడుకులు కోడిపుంజు ఈత కోసం వెళ్లి మృతి చెందారు

**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 28.**కోడి పందాల సరదా మండలంలోని టేకుబాక గ్రామానికి చెందిన ఓ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేకుబాకా గ్రామానికి చెందిన సింహాద్రి పాపారావు45 సం అతని కుమారుడు జస్వంత్ 15 సం ఆదివారం ఉదయం నరసింగపేట గ్రామంలోని 20 అడుగుల లోతు ఉన్న నీటి కుంటలో కోడిపుంజును ఈత కొట్టిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు నీటిలో పడిపోయి ఉండవచ్చునని తెలిపారు.మృతునికి భార్య అనురాధ,12 సంవత్సరాల కూతురు ఉన్నారని తెలిపారు. కట్టుకున్న భర్త కన్న కొడుకు విగత జీవులై ఆ తల్లికి తీరని దుఃఖాన్ని మిగిల్చారు.తండ్రి కొడుకుల మృతితో ఆ గ్రామమంతా విషాదం అలుముకుంది.తండ్రి కొడుకులు మృతదేహాలను పట్టుకొని అనురాధ,కూతురు ఆక్రందనలు మిన్నంటాయి.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కూనవరం ఎస్ఐ బి రామకృష్ణ అన్నారు.



## వెనుకబడిన కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి. - ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 28.** రాష్ట్రంలోని దూదేకుల, వెనుకబడిన కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం నూర్ భాషా, దూదేకుల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాలన సాగిస్తున్నారన్నారు. అందులో భాగంగానే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారనీ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారి జీవనోపాధికి కారణమైన చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నూర్ భాషా ఫెడరేషన్ చైర్మన్ నాగూర్ మీరా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ మాట్లాడుతూ తమ కులస్తులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికికృషి చేయాలని కోరారు. సీత వృత్తులకు సంబంధించిన వస్తువులను సబ్సిడీపై అందించాలని అలాగే వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన సంఘ సభ్యులు స్థానిక శాసనసభ్యులు, దూదేకుల ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రాజును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకి చెందిన నూర్ భాషా, దూదేకుల సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## తిమ్మాపురంలో కూటమి కార్యాలయం ప్రారంభం

* కార్యాలయాన్ని ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ పెన్ పవర్, డిసెంబర్ 28:**కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో జనసేన నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో నిర్మించిన కూటమి కార్యాలయాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ,కూటమి కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండే కేంద్రాలుగా మారి,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కూటమి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నూరుకుర్తి వెంకటేశ్వరరావు,కడలి ఈశ్వరి,రంభాల వెంకటేశ్వరరావు,బోళ్ల కృష్ణమోహన్,బన్ను,నందిపాటి అనంత లక్ష్మి,త్రిమూర్తులు,కరెడ్ల గోవింద్,పుల్ల శ్రీరాములు,తలాటం దుర్గబాబు,బత్తిన దొరబాబు,స్వాతి,హేమ తదితరులు పాల్గొని కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి టిడిపి నాయకులు



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 28** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కందుల చిట్టిబాబును, కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శిగా నియమితులైన కోర్పు సాయి తేజను గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేటలో కందుల చిట్టిబాబును, జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జ్యోతుల నవీన్ ను, కోర్పు సాయితేజ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ తమ అభిమాన నేతలు జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయితేజ లకు అధిష్టానం జిల్లా పార్టీలో సముచితస్థానం కల్పించి జగ్గంపేట నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ అధినేత చంద్రబాబుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వీరందరి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్ట పరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను, 2029 సార్వత్రిక ఎన్నికల్లోను కూటం విజయ డంకా మోగించే విధంగా పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోవెంపాటి రాజు, చంద్రు బ్రహ్మరాజు, పోతుల బుల్లి దొర, మాసిన బాబురావు, పైల వెంకన్న, ముంగర సూర్యరావు, వెంపాటి సతీష్, బొండా శ్రీను బాబు, జీవి రమణ, తణుకు పండు, కొమ్ముకూరి శ్రీను, అంబటిసుబ్బారెడ్డి,పసుమర్తిసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శారీరిక వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

* ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీలో ప్రత్తిపాడు సిఐ, సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 28:** శారీరక వ్యాయామం తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ , బి సూర్య అప్పారావు, ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు.ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది,యువకులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ,బి సూర్య అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఫిట్ ఇండియా కార్యక్రమానికి పిలుపునిచ్చాయని,ఇందులో భాగంగా ప్రతి ఆదివారం సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తుందన్నారు.ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిళ్లు,కార్లలో ప్రయాణించడం జరుగుతుందని,ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ,శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమన్నారు. అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని,కావున సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దఢత్వం,ఆరోగ్యాన్ని కాపాడుకోడమే ఈ కార్యక్రమం ముఖ్యోదేశ్యమని తెలిపారు.

## గోపీనాథ పట్నంలో 68వ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘన ప్రారంభం



**పెన్ పవర్, ఉంగుటూరు నవంబర్ 28:**ఉంగుటూరు మండలం గోపీనాథ పట్నంలో వెలసిన శ్రీ భక్త ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రంలో నూతన ఆలయంలో నిర్వహిస్తున్న 68వ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.

మహోత్సవాల్లో భాగంగా కలశ స్థాపన పూజాదికాలు ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వహకులు, మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామివారికి ఏకాదశి పూజలు, రుద్రాభిషేకం, సహస్రనామార్చన, పుష్ప పూజలు భక్తుల సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో అలంకరించగా, భక్తుల రద్దీతో పుణ్యక్షేత్రం కళకళలాడింది.

ఉత్సవ కార్యక్రమాల వివరాలను ఆలయ నిర్వహకులు వెల్లడించారు. 29వ తేదీన వెంకటేశ్వర స్వామి వారికి, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. 30వ తేదీన వైకుంఠ ఏకాదశి రోజున గోపూజతో పాటు శ్రీ భక్త ఆంజనేయస్వామికి లక్ష తమలపాకలతో సహస్రనామ పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే 31వ తేదీ తెల్లవారుజామున సీతారామ స్వామి వారికి మేలుకొలుపు సేవ, జనవరి 1న స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు అన్నిఏర్పాట్లు పూర్తి

* శ్రీరామగిరిదేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్,రావు
* టీడీపీపార్టీ మండలఅధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.28:** మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో కొండపై వెలసియున్న శ్రీ సుందర సీతారాములస్వామివారి దేవస్థానంప్రాగణంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరగనున్నాయని,ముక్కోటి ఏకాదశి వేడుకలకుఅన్నిఏర్పాట్లుపూర్తిచేశామని,శ్రీరామగిరిదేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్,రావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్,తెలిపారు. అనంతరం ఆదివారం శ్రీరామగిరి కొండపై ఉన్న ఆలయ ప్రాంగణాన్నినాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో,ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనాలు,పూజా కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నెల 29వ తేదీన పవిత్ర వైకుంఠ ఏకాదశి,30వ తేదీన ఉత్తర ద్వార దర్శనం నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అలంకార సేవలతో స్వామివారి సన్నిధి ఆధ్యాత్మిక కాంతితో పరవశించనుందని,తెలిపారు.అదేవిధంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాల కోసం దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అర్చకులువిజ్ఞప్తి చేశారు.భక్తుల విరాళాలు దేవస్థానం అభివృద్ధికి,సౌకర్యాల విస్తరణకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,ఉపసర్పంచ్ దుర్గారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్యప్రకాశ్ రావు,ఎస్టీ సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,ప్రజాప్రతినిధులు,నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చే రూ.70 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**రామచంద్రపురం/కె గంగవరం, పెన్ పవర్,డిసెంబర్ 28 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం భట్లపాలిక గ్రామంలో రూ.70 లక్షలతో నిర్మించనున్న బిటి, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం భూమి పూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.49.20 లక్షలతో నిర్మించనున్న బిటి రోడ్డు, పీఎం ఏ జె వై పథకం కింద రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు కు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ డిఈ కె శ్రీనివాసరావు, ఎఈ యేసు రత్నం, కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రామచంద్రపురం నియోజవర్గంలో రూ.160 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు గెద్దం పల్లపురావు, రవ్వా నాగభూషణం, గ్రామ సర్పంచ్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**పెన్ పవర్, ఉంగుటూరు నవంబర్ 28:**ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో గల షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆదివారం రాత్రి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రత్నాజీతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దుప్పట్లు అందుకున్న వృద్ధులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పలు ప్రజా సంఘాలు నాయకులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఆనూరు గ్రామంలోని స్థానిక అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో నిర్వహించిన ఈ ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పెద్దాపురం మండలం ఆనూరు గ్రామ పంచాయతీ పరిధిలో సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలు ఎదురుగా నిరుపేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాల్లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రాన్ని నిర్మిస్తున్నారని, దీనిని తక్షణమే నిలిపివేయాలన్నారు. సమీప గ్రామాల ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, పంచాయతీ తీర్మానాలు లేకుండా ఈ ప్లాంట్ నిర్మాణ పనులు చేపడుతున్నారని, ఈ పవర్ ప్లాంట్ వలన గాలి, నీరు, నేల కలుషితమై పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రాంతానికి సమీపంలో ఆదిత్య, ప్రగతి, తదితర విద్యాసంస్థల్లో వేలాదిమంది విద్యను అభ్యసిస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. గతంలో అనపర్తి నియోజకవర్గం బలభద్రపురం గ్రామంలో ఈ ప్లాంట్ నిర్మించతలపెట్టగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. తక్షణమే కాలుష్యకారక పరిశ్రమ అయిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేసి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, పలు ప్రజాసంఘాల నాయకులు ఎల్లే సత్తిబాబు, కుంచె అంజిబాబు, మడికి సత్యం, కడితి సతీష్, రెడ్డి దుర్గాదేవి, యమున, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీ అమృత విద్యార్థులు




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 28:** కాకినాడ జిల్లా వ్యాప్తంగా విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో జగ్గంపేట శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 2వ తరగతి చదువుతున్న వర్షిత్ మూడవ బహుమతి ను, 3వ తరగతి విద్యార్థి సంపత్ మూడవ బహుమతి, 5వ తరగతి విద్యార్థి వెంకట్ ఆదిత్య రెండవ బహుమతిని పొందారు. వెంకట్ ఆదిత్య జనవరిలో జరగబోయే స్టేట్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అభినందించారు.

## మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రమణ, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శారీరిక వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీలో జగ్గంపేట సీఐ వై.ఆర్.కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై, జి సతీష్.




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 28:** శారీరక వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జగ్గంపేట సిఐ వై.ఆర్.కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై, జి సతీష్ అన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది,యువకులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ,వై.ఆర్.కె శ్రీనివాస్, ఎస్సై జి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలానే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఫిట్ ఇండియా కార్యక్రమానికి పిలుపునిచ్చాయన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తుందన్నారు.ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిళ్లు,కార్లలో ప్రయాణించడం జరుగుతుందని,ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ,శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో చాలా ముఖ్యమన్నారు. అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వంతోపాటు,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని,కావున ప్రతి ఒక్కరూ సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వంతోపాటు, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# దాసరి కుమారికి వైద్య ఖర్చులకు ఆరు లక్షల ఎల్ఓసి..

**కుటుంబ సభ్యులకు బొడ్డు వెంకటరమణ చౌదరి అందజేత..**



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 28:** కోరుకొండ మండలం కోరుకొండ గ్రామానికి చెందిన దాసరి కుమారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆరు లక్షల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి ని ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూడా చైర్మన్,తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కంటే కేశవరావు, కోర్పు బుజ్జి,మాత ప్రభు, శ్రీను, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడలో యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

* జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 28:** ఈ నెల 29వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో డిసెంబర్ 29, సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జీదారులు తమ ఫిర్యాదులను %వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే అర్జీల స్థితిగతులను తెలుసుకునేందుకు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు నేరుగా ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అంబాజీపేట, పెన్ ఒవర్, డిసెంబరు 28:** అంబాజీపేట మాచవరం గ్రామపంచాయతీ మెట్ల రాంజీ కాలనీలో బేతేలు ప్రార్ధనా మందిరమలో పాస్టర్ కరుణాకరన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు భోధనలు ప్రపంచ శాంతిని నెలకొల్పుతుందని అందరూ మృదు స్వాభావంతో మెలగాలని ప్రతీ ఒక్కరికి సహాయం చేయడమే క్రీస్తు యొక్క బోధనలని కరుణాకర్ సూచించారు. రాష్ట్ర, గ్రామ అభివృద్ధి కొరకు ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దైవజనులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొర్లపాటిగోపి, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులను ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రస్థాయి క్విజ్‌లో ర్యాలి విద్యార్థిని ప్రతిభ

* మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థినికి నగదు పురస్కారం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 28:** భారతీయ విజ్ఞాన మండలి, ఏపీ కాస్ట్ వారి ఆధ్వర్యంలో తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామానికి చెందిన రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని బి. ఇషిత రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి ఘనత . ఈ సందర్భంగా ఆమెకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెమొంటో అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.
ఇషిత ఈ విజయానికి గైడ్ టీచర్ వెంకటలక్ష్మి, సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థినితో పాటు గైడ్ టీచర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సూరిబాబు, ఎస్ఎంసీ చైర్మన్ దుర్గారావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు మెరిసేలా ప్రోత్సహిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## ఈనెల 30న రాజానగరం స్కిల్ హిబ్ లో జాబ్ మేళా

* జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం మండల ప్రజా పరిషత్ స్కిల్ హబ్ ప్రాంగణంలో ఉపాధి నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ తెలియ చేశారు. ఈ జాబ్ మేళా డిసెంబర్ 30వ తేదీ (మంగళవారం) ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో స్కిల్ హబ్ నందు జరగనుందనీ అయన తెలియచేశారు .
ఈ జాబ్ మేళాలో ప్రముఖ రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్,ఫోన్ పే మరియు ఎస్ బి ఐ, అర్ బి ఎల్ క్రెడిట్ కర్డ్స్ సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయనీ వి.డి.జీ మురళి పేర్కొన్నారు. పది, ఐటిఐ,12వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు, అలాగే అనుభవం ఉన్నవారు లేదా ఆసక్తిగలవారు 19 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటే అర్హులన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తామని తెలిపారు. జాబ్ మేళా లో పాల్గొనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా, ఆధార్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకునీ రావాలని సూచించారు.
మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలియ చేశారు .

# నేడు దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ తొత్తుల ను తరిమికొట్టాలి

**కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ లకు సన్మానం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,డిసెంబర్ 28 :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి కే విశ్వేశ్వరరెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళి ల ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచి పెట్టారు.
కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ లేకుంటే భారతదేశానికి స్వతంత్రం వచ్చేది కాదన్నారు. బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి గాడ్సే అయితే, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చిన ప్రధాని మోడీ రెండవ గాడ్సే అని విమర్శించారు. జనవరి 5వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఈ పథకం మార్చడాన్ని నిరసిస్తూ ఉద్యమం చేపడతామన్నారు. ఎంపీ పురందేశ్వరికి ఏ పార్టీ వలన కేంద్ర మంత్రి పదవి వచ్చిందో ఆమె గ్రహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళి మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు ప్రాణంగా పెట్టి, ఆస్తులను ధారపోసి దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చారన్నారు. పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కువగా పాలన చేసిన ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని దేశం అభివృద్ధి ఆయన పాలనలోనే జరిగిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ జూడో యాత్ర దేశవ్యాప్తంగా చేశారని తెలిపారు.రాష్ట్ర పార్టీ మహిళా విభాగం కార్యదర్శి అరిగెల అరుణ్ కుమారి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేర్లు మార్చి బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉందని బిజెపి పార్టీని తరిమి కొట్టలన్నారు.

**సీనియర్ లకు ఘన సన్మానం:**
ఈ సందర్భంగా పార్టీకి అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు బాలేపల్లి మురళి, అరిగెల అరుణకుమారి, రఫీ ఉల్ల బేగ్, కాకర్ల హరిబాబు, మోతా శారద, చామర్తి లీలావతి, డాక్టర్ వడయార్, వెలగ రామకృష్ణ, ఇజ్జరవతు సత్యనారాయణ, చింతాడ వెంకటేశ్వరరావు, బత్తిన చందర్రావు లను శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు.
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళి, పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, పిసిసి జనరల్ సెక్రెటరీ ఆరిగల అరుణ కుమారి, మాజీ జిల్లా అధ్యక్షులు రఫీ ఉల్లా బేగ్, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మోతా, శారద నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు చామర్తి లీలావతి, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వాడయార్, రాజానగరం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, పిసిసి సభ్యులు బెజవాడ రంగారావు, జిల్లా ఎస్సీ కమిటీ చైర్మన్ శాఖ పుల్లారావు, కడియం నియోజకవర్గం కోఆర్డినేటర్ జెటి రామారావు, జిల్లా కోశాధికారి వెలగ రామకృష్ణ, దేవరపల్లి మండల అధ్యక్షులు పాక చిన్నబ్బాయి, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, ఇజ్జరవుతు సత్యనారాయణ, జిల్లా లింగ్విస్టిక్స్ అధ్యక్షులు కిషోర్ జైన్, డిసిసి ఉపాధ్యక్షులు దేవత సుధాకర్, ప్రభాకర్ చౌదరి, ఎస్సీ సెల్ చైర్మన్ జాలా నటరాజ్, గుండపు యేసు, కోకా వేగానందం ఆనంద్ కుమార్, చింతాడ వెంకటేశ్వరరావు, దోసపాటి సత్య ప్రసాద్, పాకా సురేష్, వమ్మరవల్లి రవి ప్రకాష్, డాక్టర్ కే. బాబు వేణుగోపాల్ వమ్మరవెల్లి సత్య వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు రూ .35 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** రూరల్ నియోజకవర్గం, కడియం మండలం,దోసలమ్మా కాలనీ, నందు కరెంట్ వైర్లు తగిలి అగ్ని ప్రమాదం లో యాళ్లంశెట్టి సముద్రం, కూలి గా పంచేసుకుంటున్న వారి ఇళ్ళు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం టీడీపీ యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ ఆదివారం దోసలమ్మా కాలనీ లో ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గోరంట్ల రవి రామ్ కిరణ్ రూ .35 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యాన్నిచ్చి అన్ని విధాలా ఆధుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వెలుగుబంటి రఘురామ్ (నాని),ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ,పంతం గణపతి , మార్గాన్ని ఏడుకొండలు, కంఠం చెట్టి సుబ్రహ్మణ్యం గట్టి సుబ్బారావు, సోడా సాని దుర్గారావు కోమలి రామకృష్ణ నూనె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి కార్యక్రమాలు హాజరవుతున్న ఎమ్మెల్యే. రాము

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 28.**
స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సోమవారం గోపాలపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇందిరమ్మ కాలనీ, ఎస్బిఐ బ్యాంకు వద్ద నిర్మించిన అంగన్వాడి కేంద్ర భవనాలను అలాగే ఉప్పరగూడెంలో ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోకులం షెడ్లను సైతం ప్రారంభించనున్నారు. కార్యక్రమాలకు ముందు జాతీయ రహదారి ప్రక్కన పెద్దగూడెం వెళ్లే రహదారి వద్ద టిడిపి మండల శాఖ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరవుతున్న నేపథ్యంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నాయకులు తరలిరావాలని రాము కోరారు.

# కోడిపందెం, పేకాట శిబిరంపై దాడి

ముగ్గురు పందెంరాయుళ్లు, ఐదుగురు జూదరులు అరెస్టు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 28:** జగ్గంపేట మండలంలో కోడి పందాలు, పేకాట శిబిరాలపై జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు వరుసగా దాడులు చేస్తున్నారు. ఆదివారం వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో కోడిపందాలపై ఎస్ఐ రఘునాధరావు తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు పుంజులు, రెండు కత్తులు, రూ.5060 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. అలాగే జగ్గంపేట టవర్ కాలనీ ఏరియాలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5600 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిదందన్నారు. మండల గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాలు, గుండాట, పేకాట, ఎత్తులాట, బొమ్మ బొరుసు వంటి జూదక్రీడలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలన్నారు. జూదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 28:** అసంఘటిత కార్మిక రంగానికి చెందిన తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు ఏకమై అల్లూరి సీతారామరాజు భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఏర్పరచుకుని తొలిసారిగా ఎన్నికలు ఆదివారం నిర్వహించు కున్నారు . స్థానిక వై ఆర్ సి లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు నిమిత్తం సుమారు 200 మంది కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో తాపీ మేస్త్రిలు, డైలీ కూలీలు సమూహంగా ఏర్పడి వారి సలహాలతో, సూచనలతో ఏలేశ్వరంలో మొట్టమొదటిసారిగా తాపీ పనివారల సంఘం కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా పాండ్రింకి సూర్యప్రసాద్ , ఉపాధ్యక్షుడిగా మజ్జి శ్రీనివాస్, కార్యదర్శిగా పలికెల శ్రీను , జాయింట్ సెక్రెటరీ దొంతల అప్పారావు, కోశాధికారిగా నందుకూరి నాగ శంకర్, జాయింట్ క్యాషియర్ యర్ర శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా గుండుబెల్లి చక్రం, సరుగోలు చిన్న అప్పారావు, బూర్ల శ్రీనివాసరావు, మామిడాల వెంకటరమణ, ఏనుగు వీర వెంకటరమణ, శిడగం సంజీవి, బూడి వీరరాఘవ, ముత్యాల రాజు, ముంజేటి భద్రం, గొలగాని అప్పారావు, సర్నీడ్డి రామకృష్ణ ఎన్నిక కాబడ్డారు. గౌరవ అధ్యక్షులుగా నందుకూరి నాగ శంకర్, చల్లా త్రిమూర్తులు, జమ్ము పాండు, కిలాడి వీరబాబులను భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం వైఆర్సి కాలనీ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు కార్మికులు ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్ కు చేరుకొని నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. సెంటర్లో కేక్ కట్ చేసి అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తదుపరి సంఘం మొదటి మీటింగు ఫిబ్రవరి ఒకటవ తారీఖున ఏర్పాటు చేసి, సంఘ నియమ నిబంధనలు తదితర అంశాలపై చర్చించుకోవడం జరుగుతుందని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే ఆరోగ్యం




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 28:** వ్యాయాంతోనే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ అన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగ్గంపేట పోలీసే స్టేషన్ నుంచి పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్లకార్డుల్లో ప్రదర్శించారు. గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునాధరావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జగ్గంపేటలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 28:** జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రతి రూపం ఉక్కు మహిళ, భారతరత్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలతో అలంకరించి కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలని నినదించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ 1885 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి లక్షల మంది బలి దానాలతో భారతదేశానికి బ్రిటిష్ బానిసత్వం నుండి స్వాతంత్రం తీసుకొచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఏపీ సీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జోడ చైతన్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా రైతుల ఆర్థికాభివృద్ధికి పెరటి కోళ్లు కీలకం




★ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

**పెన్ పవర్, ఉంగుటూరు డిసెంబర్ 28:**గ్రామీణ ప్రాంత మహిళా రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పెరటి కోళ్ల పెంపకం ఎంతో కీలకమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఉంగుటూరు మహిళా సమైఖ్య కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా తొలి విడతగా ఉంగుటూరు మండలంలోనే 200 యూనిట్ల పెరటి కోళ్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి ఎంతో ఉందన్నారు. ఒక్కో యూనిట్‌కు ఆరు కోడిపెట్టలు, నాలుగు కోడిపుంజులు, దాణా, వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ అందించగా యూనిట్ వ్యయం రూ.5 వేలు అని తెలిపారు. లబ్ధిదార మహిళా రైతులకు కోళ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డీఆర్డీఏ డీపీఎం పార్ధసారధి మాట్లాడుతూ వినూత్న మార్గాల్లో సంపద సృష్టించి మహిళలు అదనపు ఆదాయం పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఐదు సెంట్ల విస్తీర్ణంలోనే కొరమేను చేపల పెంపకానికి రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రయోగాత్మకంగా రూ.1.70 లక్షలతో వెయ్యి కొరమేను పిల్లలను పెంచితే ఖర్చులు పోను సుమారు రూ.2 లక్షల లాభం వస్తోందన్నారు. జిల్లాలో చింతలపూడిలో ఐదు యూనిట్లు, ఉంగుటూరులో మూడు యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. కొరమేను పెంపక యూనిట్ ధర రూ.4.40 లక్షలు కాగా, పీఎంఈజీపీలో 30 శాతం రాయితీపై రుణ సదుపాయం ఉందన్నారు.

డీఆర్డీఏ పీడీ విజయరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటోందన్నారు. ఇక్కడి డ్వాక్రా మహిళలు వినూత్న పద్ధతుల్లో కుటీర, చేతి వృత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నందునే పెరటి కోళ్ల యూనిట్లు తొలి విడతలో మంజూరు చేశామన్నారు. భీమడోలు మండలంలో గుర్రపు డెక్క, తూడుతో కొల్లేరు ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రాసెసింగ్, డెకరేషన్ వస్తువుల తయారీకి ప్రతిపాదనలు ఆమోదం పొందాయన్నారు. త్వరలో శిక్షణ కార్యక్రమం చేపడతామన్నారు.

భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి మాట్లాడుతూ కోడి, పాడి, వంట వంటి సంప్రదాయ ఆర్థిక విధానాలను తిరిగి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు సర్పంచి బందారు సింధు, ఉపసర్పంచి జగదీష్, డిప్యూటీ ఎంపీడీవో జి.రమేష్, అడపా శోభారాణి, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక వేదిక మార్పు

**డిసెంబర్ 29న భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ**

**భీమవరం, పెన్ పవర్ డిసెంబర్ 28 :**పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)" కార్యక్రమం వేదికలో తాత్కాలిక మార్పు చేసినట్లు జిల్లా పోలీసు కార్యాలయం ప్రకటించింది.

ఈ నెల డిసెంబర్ 29, సోమవారం నాడు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పటివరకు జరుగుతున్న గొల్లలకోడేరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద కాకుండా, భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

గొల్లలకోడేరు జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, ఫిర్యాదుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అందువల్ల, తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు ఈ వేదిక మార్పును గమనించి, డిసెంబర్ 29, సోమవారం ఉదయం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 28:** అంబాజీపేట బస్టాండ్ వద్ద గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ కాంగ్రెస్ పార్టీ 141 వఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ పతాకావిష్కరణ గావించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను కొనియాడినారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో దేశ ప్రజలకు ఉపయోగపడే నాగార్జునసాగర్ ప్రాజెక్టు, విశాఖ ఉక్కు కర్మాగారం, డి ఆర్ డి ఓ, శ్రీహరికోట వంటి ఎన్నో పరిశోధనా కేంద్రాలు నెలకొల్పి దేశ ప్రజలకు అంకితం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న డబల్ ఇంజన్ ఎన్డీఏ సర్కార్ మాత్రం దోపిడీదారులకు, ఆర్థిక నేరస్తులకు కొమ్ముకాస్తుందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరముల అయిందని నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నారు తప్ప మన రాష్ట్రానికి సంబంధించిన తలమానికమైనటువంటి పోలవరం ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి చేయలేకపోయినా అసమర్థ ప్రభుత్వం దేశాన్ని పరిపాలిస్తుందని విమర్శించారు, దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మరల అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, ములపర్తి మోహన రావు లకు సాలు వా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు కొల్లి సరోజిని, నాయకులు మహమ్మద్ అబీబ్, బొంతు శివ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, మట్టపర్తి శ్రీను, యుగంధర్ ఇతరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ అన్నారు..

★ ఆవరణలోనే వదిలేశారు.



**ఏలూరు డిసెంబర్ 28 పెన్‌పవర్ :** పెదవేగి మండలం అమ్మపాలెం పెదపాడు మండలం వట్లురులో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసేందుకు తీసుకువచ్చిన పైపులు స్దానిక పంచాయితీ కార్యాలయాల వద్ద వృధాగా పడేశారు.దీంతో ఆయా గ్రామాలలో నీరు పట్టుకునేందుకు ప్రజలు పడుతున్నారు.కొత్తూరు బిసి కాలనీలో రెండు చోట్ల కుళాయిలు ఏర్పాటు చేశారు. కానీ దిమ్మెలు లేక చిన్న చిన్న గిన్నెలతో నీరు పడుతున్నారు.టెండర్లు పూర్తి చేసి ఇంటింటికి కూళాయిలు పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా రోబో ఫెస్ట్-2025

**అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులు దృష్టి సారించాలి - డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు**




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 28:**లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో రోబో ఫెస్ట్ – 2025 రాష్ట్రస్థాయి సాంకేతిక సదస్సును ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.కృత్రిమ మేధ (ఏఐ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ఆదిత్య డిగ్రీ కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల రోబోలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ,రోబో ఫెస్ట్ వంటి సాంకేతిక కార్యక్రమాలు భవిష్యత్ ఇంజనీర్లు,సాంకేతిక నాయకులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక అభ్యాసం,సమస్యల పరిష్కారం, అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆల్కయోన్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వశిష్ట్, దేవన్స్ క్లాసెస్ ఫౌండర్ డి. సాయి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, నైపుణ్యాల అభివృద్ధికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను,వారిని ప్రోత్సహించిన అధ్యాపకులను వారు అభినందించారు. రోబో ఫెస్ట్‌లో సింగిల్స్, డబుల్స్ విభాగాలలో ఉత్కంఠభరితమైన పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. సింగిల్స్ కేటగిరీలో విజేతకు రూ.25,000 నగదు బహుమతి మరియు బంగారు పతకం, రన్నరప్‌కు రూ.10,000 నగదు బహుమతి మరియు వెండి పతకం అందించారు. డబుల్స్ కేటగిరీలో విజేతలకు రూ.30,000 నగదు బహుమతి మరియు బంగారు పతకాలు, రన్నరప్‌కు రూ.10,000 నగదు బహుమతి మరియు వెండి పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీన్, విభాగాధిపతి యు. సిద్దార్థ రెడ్డి పర్యవేక్షించారు. రోబో ఫెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఐటి మేనేజర్ కార్తీక్, కంప్యూటర్స్ విభాగాధిపతి వి.ఎస్.ఎన్. కుమార్, అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు

★ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం

★ ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 28:**

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమైన పునాదులని, కష్టపడి చురుకుగా పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన కార్యకర్తలను మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనను ప్రజలకు సమర్థవంతంగా వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో పాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజారంజక పాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తూ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్,కాజులూరు, కే. గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు,చవ్వాకుల నారాయణమూర్తి,మేడిశెట్టి రవికుమార్, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ,స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు,దిగుమర్తి వీరబాబు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యదేచ్చగా అక్రమ కలప దందా..చోద్యం చూస్తున్న అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 28:**అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఏజెన్సీ ప్రాంతాల నుండి గోకవరం మీదుగాసీతానగరం మండలవైపుకు కూనవరం నల్లగొండ రహదారి వైపుకుఅక్రమ కలప రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది.కొంతమంది కలప వ్యాపారులు అక్రమ సంపాధనే ధ్యేయంగా ఇష్టానుసారంగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు, టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొంత మంది అటవీ అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. హెూటళ్లకు సామిల్ డిపోలకు తరలుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బొలెరో వాహనాలల్లో కలపతరలిస్తున్నసంబంధిత అధికారులు అక్రమంగా చెట్లను నరికి సొమ్ము చేసుకునే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెప్పిస్తున్నట్లు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నెలవారీ మామూళ్లుకి అలవాటు పడిన అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడంతో కలప రవాణా వ్యాపారుల ఆడిందే ఆట, పాడిందే పాటలాగా తమ దందాను మూడుకొమ్మలు, ఆరు చెట్లలాగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెట్ల నరికివేతపై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమారులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ధర్మవరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముదునూరి మురళీకృష్ణ రాజు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 28:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో

కల్వరీ వెలుగు చర్చ్ ఆఫ్ గాడ్ వారు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు , ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

పాస్టర్ జాన్ ప్రసాద్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించడమే కాకుండా, మురళీకృష్ణంరాజు చేతుల మీదుగా 50 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో ఆచరణనీయమన్నారు. చర్చికి చేరుకున్న మురళీకృష్ణంరాజుకు సంఘ సభ్యులు అపూర్వస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,బైరా జేసుదాస్,యాళ్ల ఏసు,జువ్వల ముసలయ్య,రాపా అప్పన్న,నానిపల్లి వెంకన్న, మాగాపు నాని,కల్వరీ వెలుగు చర్చ్ ఆఫ్ గాడ్ సభ్యులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 10 కిలోల గంజాయి పట్టివేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 28** మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీలు చేస్తుండగా మోటార్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ను పోలీసులు గమనించి, పారిపోవడానికి ప్రయత్నించారని తెలిపారు. అనుమానం కలిగి వారిని ఆపి మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా 10 కేజీల 150 గ్రాములు గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఒరిస్సా బోర్డర్ నుండి తెలంగాణ రాష్ట్రం కామారెడ్డికి అక్రమంగా రవాణా చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజ్పుత్ కమల్ సింగ్, ఆకుల వంశీకృష్ణ లను పట్టుకొని మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నట్లు డిఎస్పి తెలిపారు .ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు, ఎస్సై వి క్రాంతికుమార్ సిబ్బంది ఉన్నారు.

# అంబాజీపేట లో జనవరి 6వ తేదీన 28వ లక్ష తులసి పూజ



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 28**:స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని అందరి సహకారంతో వచ్చే నెల 6వ తేదీన వైభవంగా నిర్వహిద్దామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష తులసి పూజా కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. లక్షతులసి పూజా మహెూత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నర్సింహాచార్యులు పర్యవేక్షణలో జరుగుతుందని

గత 27 సంవత్సరాల నుండి అత్యంత వైభవంగా భక్తుల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని నేడు 28వ లక్ష పూజా కార్యక్రమం భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని

ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిద శ్రీనివాసరావు, నయినాల ప్రభాకర్ తెలిపారు. అలాగే ఈ నెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారి దర్శించుకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సూదాబత్తుల రాము. పరసా సుబ్బారావు, మేడిద బుచ్చుబ్బాయి, వీరా సతీష్, పళ్ల సూర్యప్రకాశరావు, పళ్ల ఏడుకొండలు, కొర్లపాటి బాబి, రవణం విజయ్, తోరం ఏసు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com